# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 228 | గురువారం 09-01-2025 | పేజీలు : 12 | వెల-6








**అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలన మోదీ నినాదాలు**

**ఒకేరోజున రూ.2,08,548 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఒక రికార్డ్**

**ఇంతటి శుభదినం నా జీవితంలో మొదటిసారి**

**నదుల అనుసంధానానికి సాయం అందించాలని కేంద్రాన్ని కోరుతున్నా**

**ఎన్డీయే కాంబినేషన్ భవిష్యత్తులోనూ కొనసాగుతుంది**

**విశాఖపట్నం ప్రజావేదిక బహిరంగ సభలో**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**పధాని మోదీతో కలిసి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం**


# విశాఖలో ప్రధాని రోడ్ షో

విశాఖపట్నం చీఫ్ బ్యూరో, జనవరి 8 పల్లె వెలుగు

నంది పత్రిక ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రపంచం మెచ్చిన నాయకుడని, మోదీ దేశానికే కాకుండా ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా గ్లోబల్ లీడర్‌గా ఉంటారని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో ప్రధాని మోదీ సూర్తితో ముందుకెళ్తామని ఉదౌటించారు. రాష్ట్రంలో రూ.2,08,548 కోట్ల విలువైన పనులకు ప్రధాని మోదీతో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభకు తరలివచ్చిన జనసందోహాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇటువంటి శుభదినం నా జీవితంలో చూడలేదు 'సభకు తరలొచ్చిన ప్రజానీకాన్ని చూస్తుంటే ఎక్కడ లేని ఆనందం కలుగుతోంది. మన ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ రోడ్ షో అదిరింది. ప్రజల్లో విశ్వాసం, నమ్మకం ఉన్న నాయకుడు ప్రధాని మోదీ. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో నిలిచిపోతుంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా రాష్ట్రంలో రూ.2,08,548 కోట్ల విలువైన పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకున్నాం. ఇటువంటి శుభదినం నా జీవితంలో మొదటి సారి జరిగింది. పుడిమడక వద్ద ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్‌లో రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. విశాఖ వాసుల చిరకాల కాంక్ష అయిన రైల్వే జోన్‌కు కూడా శంకుస్థాపన చేశాం. రైల్వే జోన్‌కు భూమి కేటాయించాలని కేంద్రం అడిగినా గత ప్రభుత్వం ఇవ్వలేదు. అధికారంలోకి రాగానే 52 ఎకరాల భూమి ఇచ్చాం. నేడు ప్రధాని ఆశీస్సులతో జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో రూ.1877 కోట్లు పెట్టుబడులతో బల్క్ డ్రగ్ పార్క్, రూ.4,593 కోట్లతో 10 ప్రాజెక్టులకు సంబంధించి రోడ్డు నిర్మాణం, విస్తరణ పనులు, రూ.2,139 కోట్లతో క ృష?పట్నం పారిశ్రామిక పార్క్, రూ.6,028%% కోట్లతో 6 రైల్వే ప్రాజెక్టులు, రూ.3,044 కోట్లతో 234.28 కి.మీ రోడ్లు, రూ.5,718 కోట్లతో 323 కి.మీ మూడు రైల్వే లైన్ పనులకు శంకుస్థాన చేసుకున్నాం.' అని అన్నారు.

**భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్**

'మన ప్రభుత్వం వచ్చి 7 నెలలే అయింది. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఏపీకి మోదీ మొదటి సారి వచ్చి రూ.2,08,548 కోట్ల పనులకు శంకుస్థాన, ప్రారంభోత్సవాలు చేయడంపై ధన్యవాదాలు తెలుపుతున్నా. అనునిత్యం అభివ ృద్ధి కార్యక్రమాలు చేస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ప్రజలకు ప్రధాని మోదీ దగ్గరయ్యారు. మోదీపై అభిమానం ఉత్తరాదికి పరిమితం అంటున్నారు. కానీ మోదీ..




















# ప్రధాని మోదీ రోడ్ షో



దేశం, ప్రపంచం మెచ్చే నాయకుడు. మొన్నటి ఎన్నికల్లో నరేంద్రమోదీ, నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నేను కలిసి పోటీ చేశాం. రాష్ట్ర చరిత్రలో లేని విజయాన్ని ప్రజలు మాకు ఇచ్చారు. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లు వేసి 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాల్లో విజయం కట్టబెట్టారు. భవిష్యత్తులోనూ ఏపీలో ఇదే కాంబినేషన్ కొనసాగుతుంది... ప్రధానిగా మోదీ ఉంటారు. హర్యానా, మహారాష్ట్రలో మోదీ నాయకత్వంలో ఎన్డీయే ఘన విజయం సాధించిందంటే అదీ మోదీ చరిష్మా. రాసిపెట్టుకోండి ఢిల్లీలో గెలిచేది కూడా ఎన్డీయేనే. దానికి కారణం దేశం కోసం మోదీ పని చేసిన విధానం.' అని మోదీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు.

**మోదీ నినాదాలు సంక్షేమం, అభివ ృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన**

'మోదీజీ... ప్రజల కోసం నిత్యం పోరాడే మీకు ప్రజలంతా అండగా ఉన్నారు. సంక్షేమం, అభివ ృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన అనే నినాదాలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. పీఎం కిసాన్ నిధి కింద ఏడాదికి రైతులకు రూ.6 వేలు ఇస్తున్నారు. కరోనా సమయం నుంచి ఉచిత రేషన్ ఇస్తున్నారు. మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, గతిశక్తి, భారత మాల వంటి ఉద్యమ కార్యక్రమాలతో%తీ% దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఇళ్లులేని పేదలకు ఇళ్లు కట్టిస్తున్నారు. జనవరి 1న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరేలా పీఎం పసల్ బీమాను పెంచారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగిస్తూ నిర?యం తీసుకున్నారు. పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలను తీసుకొచ్చారు. 7 నెలల్లోనే ఇవన్నీ చేయగలిగారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదాలతో మోదీ ముందుకెళ్తున్నారు. 2014 నాటికి ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5 స్థానానికి తీసుకొచ్చారు. 2029 నాటికి 3వ స్థానానికి, 2047నాటికి ప్రపంచంలో దేశం రెండు, లేదా మొదటి స్థానంలో ఉంటుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇది మరెవరికీ సాధ్యం కాదు... ఒక్క మోదీకే సాధ్యం.' అని సీఎం తెలిపారు.

**రాష్ట్రంలో ఊపందుకున్న పెట్టుబడులు**

'విభజన సమయంలో ఏపీకి న్యాయం చేయాలని





కోరారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఏపీ జీవనాడి అయిన పోలవరం పనులు ఆగకుండా జరగడం కోసం 7 ముంపు మండలాలను ఏపీలో విలీనం చేస్తూ నాడు తొలి కేబినెట్ సమావేశంలోనే ఆమోదించారు. విభజన హామీల్లో భాగంగా ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్ యూనివర్సిటీ, సెంట్రల్ వర్సిటీ వంటి దాదాపు 12 సంస్థలను రాష్ట్రానికి కేటాయించారు. మళ్లీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ ఇచ్చింది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వంలో పెంచిన పింఛన్లు, అన్న క్యాంటీన్లు, దీపం కింద ఆడబిడ్డలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా సూపర్-6 హామీలను అమలు చేసే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుంది. కష్టాలు, సమస్యలు ఉన్నాయి అధిగమిస్తాం. ఒకవైపు అభివ ృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని సుపరిపాలనలో ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్రంలో పెట్టుడులు ఊపందుకున్నాయి. రాష్ట్ర బ్రాండ్‌ను పెంచుకుంటున్నాం. దేశానికి ముంబై ఏ విధంగా ఆర్థిక రాజధానిగా ఉందో, మన రాష్ట్రానికి విశాఖపట్నం కూడా ఆర్థిక రాజధాని. ఐటీ, ఫార్మా, పర్యాటక రంగాలు విశాఖలో పురోగతిలో ఉన్నాయి. ప్రధాని మోదీ అరకు కాఫీని ప్రమోట్ చేయడంతో ప్రపంచం మొత్తం మోస్ట్ బ్రాండ్‌గా తయారైంది.' అని తెలిపారు.

**మోదీజీ...మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుంటాం**

'మోదీజీ...మీరు అభివ ృద్ధికి అనుకూలమైన నిర?యాలు తీసుకుంటున్నారు. మేము మిమ్మల్ని ఎప్పుడూ స్ఫూర్తిగా తీసుకుంటాం. అమరావతి రాజధానికి మీరే శంకుస్థాపన చేశారు. మీ ఆశీస్సులతోనే రాజధానిని పూర్తి చేసుకుంటాం. దాన్ని మీరే ప్రారంభిస్తారు. మీరు ఒకసారి అమరావతి రావాలని కోరుతున్నాం. నదుల అనుసంధానికి కూడా మీరు ప్రాధాన్యం ఇస్తారు. పోలవరం ప్రాజెక్టును మీ నాయకత్వంలో పూర్తి చేస్తాం. మీ ఆశీస్సులతో నదుల అనుసంధానం ప్రారంభిస్తున్నాం.. మీ ఆశీస్సులతోనే పూర్తి చేస్తాం. బీపీసీఎల్ ప్రాజెక్టు అత్యంత వెనకబడిన ప్రాంతమైన రామాయపట్నం వచ్చింది. రాష్ట్ర ప్రజల మీకు ధన్యవాదాలు చెబుతున్నారు. గూగుల్ కూడా ఏఐలో పెట్టుబడులు పెట్టేందుకు విశాఖపట్నం వస్తోంది. గూగుల్ ప్రతినిధులు నాతో సమావేశమైనప్పుడు భవిష్యత్తులో పన్నులు పెంచే అవకాశం ఉందా అని ప్రస్తావించారు. ఇటీవల ప్రధానితో సమావేశమైనప్పుడు ఈ అంశం ప్రస్తావించాను. ప్రభుత్వం తెచ్చిన పాలసీల్లో మార్పులు ఉండవు.. మీరు ధైర్యంగా ముందుకెళ్లండని చెప్పారు. దీనికంటే విశాఖ ప్రజలకు ఏం కావాలి.? మోదీజీ... మీ బడి, నా బడి ఒకటే. రేపు చేయాల్సిన పని, నిన్ననే చేసి ఉంటే బాగుండేదని ఆలోచించే ప్రధాని ఉండటం మన రాష్ట్ర ప్రజల అద ృష్టం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివ ృద్ధి ఎన్డీయే విధానం. కొప్పర్తి, ఓర్వకల్లుకు ఇండస్ట్రియల్ పార్కులు వచ్చాయి. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. వికసిత్ భారత్ నరేంద్ర మోదీ కల. స్వరా?ంధ్ర ప్రదేశ్ మన కల. ప్రధాని దేశాన్ని ప్రపంచంలో నిలబెడితే...2047 నాటికి ఏపీ దేశంలో అగ్రస్థానంలో ఉండాలి. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు సరైన సమయంలో మోదీ దేశానికి ప్రధాని అయ్యారు.' అని సీఎం అన్నారు.

**ఇక విజయాలు తప్ప అపజయాలు ఉండవు**

'మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు నిరంతరం కొనసాగించాలి. మధ్యలో వచ్చే విధ్వంస పాలకులతో లక్ష్యాన్ని చేరుకోలేం. నిరంతర పాలన ఇస్తే ఏ విధంగా అభివ ృద్ధి జరుగుతుందో చేసి నిరూపించిన వ్యక్తి మోదీ. ఎన్డీయే బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. ఇక్కడ కూటమి ధ ృడంగా ఉంటే ఏపీ బలంగా ఉంటుంది. డబుల్ ఇంజన్ సర్కార్... డబుల్ డిజిట్ గ్రోత్. రెండు ప్రభుత్వాలు ఒక్కటిగా ఉంటే రెండంకెల వ ృద్ధి సాధ్యమై పేదరికం పోతుంది. కూటమి తరపున హామీ ఇస్తున్నా... పేదరికం లేని, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తాం. ఇది మొదటి అడుగు... ఇక జయాలే తప్ప అపజయం ఉండదు.' అని సీఎం చంద్రబాబు అన్నారు.
















# గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా ఏపీ

**విశాఖపట్నం,** గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ పవర్ హౌస్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. డీప్ టెక్ నైపుణ్య ఫౌండేషన్, ఏపీ డిజిటల్ టెక్నాలజీ లీడర్‌షిప్ ఫోరం విశాఖలో నిర్వహిస్తున్న రెండు రోజుల ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సు-2025ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచానికే తలమానికంగా నిలిచే డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందన్నారు. స్వరా?ంధ్ర-2047లో భాగంగా 2ట్రిలియన్ డాలర్ల ఆదాయ లక్ష్యంతో ఐటీ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లనున్నామన్నారు. ఇన్నోవేషన్, డీప్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంచుకుంటే ఆర్థిక అభివ ృద్ధితో పాటు సామాజిక పురోగతి సాధ్యపడుతుందన్నారు. సీఎం చంద్రబాబు దూరద ృష్టితో విశాఖలో ఏర్పాటుచేసిన మెడ్‌టెక్ పార్కు వైపు ప్రపంచమంతా చూస్తోందని, ఇది ఎంతో గర్వకారణమని అన్నారు. ఏఐ వర్సిటీని విశాఖలోనే ఏర్పాటు చేస్తామన్నారు. ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు 21 రోజుల్లోనే అనుమతి ఇస్తామన్నారు. రాష్ట్రంలో విద్యా విధానాలను కూడా మారుస్తామని లోకేశ్ చెప్పారు. పరిశ్రమలకు అవసరమైన నిపుణులను విద్యాసంస్థలు అందించలేకపోతున్నాయని, ఈ అంతరాన్ని పూడుస్తామని చెప్పారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఏపీ ప్రస్తుతం తొమ్మిదో స్థానంలో ఉందని, దీనిని మూడో స్థానానికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డ్రోన్లను కొందరు మిస్సైళ్లను చేరవేయడానికి ఉపయోగిస్తుంటే ఏపీ ప్రభుత్వం విపత్తు సహాయ కార్యక్రమాలకు ఉపయోగిస్తోందన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమలో కియా మోటార్స్ ఏర్పాటు చేయడం వల్ల ఇప్పుడు ఆ జిల్లా ఉభయ గోదావరి జిల్లాలతో తలసరి ఆదాయంలో పోటీ పడుతోందన్నారు. కర్నూలును పునరుత్పాదక ఇంధన కేంద్రంగా, చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా, గోదావరి జిల్లాలను ఆక్వా హబ్‌గా అభివ ృద్ధి చేస్తున్నామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కెమికల్ పార్క్ ఉత్తరాంధ్రలో రాబోతుందన్నారు.

**పారిశ్రామికవేత్తలకు బాసట..**

పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా సాయం అందిస్తామని లోకేశ్ అన్నారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించామని తెలిపారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ, విశాఖలో ఐటీ అభివ ృద్ధికి అవసరమైన వాతావరణం ఏర్పాటు చేస్తామన్నారు. పరిశోధన, అభివ ృద్ధి రంగాలపై ఎక్కువ ద ృష్టి సారించాలని సూచించారు





# కార్యకర్తలను పట్టించుకోండి!

**హైదరాబాద్,** "అధికారం వచ్చి ఏడాది గడిచింది. మీరు పదవులు అనుభవిస్తున్నారు. ఇకనైనా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కార్యకర్తలకు న్యాయం చేయండి.. వారిని కాపాడుకోండి. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసి వారికి అవకాశం కల్పించండి" అని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్.. టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో కాంగ్రెస్ నేతలకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని, వారి పనితీరుకు సంబంధించిన పూర్తి సమాచారం తన వద్ద ఉందని అన్నారు. మంత్రుల పనితీరు పట్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల పనితీరు పట్ల పార్టీ కార్యకర్తలూ సంతోషంగా లేరని తెలిపారు. దీనిని సరిదిద్దుకోవాలని సూచించారు. గాంధీభవన్‌లో వారానికోసారి నిర్వహిస్తున్న 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమాన్ని జిల్లాల్లోనూ నెలకోసారి నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు, కార్యకర్తలకు దగ్గర కావాలన్నారు.

ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి, పీఏసీ సభ్యులు వివరించగా.. వాటి అమలుతీరుపై వేణుగోపాల్ సంత ృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లడంలేదని, పార్టీ సోషల్ మీడియా వింగ్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దీనిని ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకెళ్లే కార్యాచరణను అమలు చేయాల్సిందిగా పీసీసీకి సూచించారు. ఇక 2025 సంవత్సరాన్ని పార్టీ సంస్థాగత నిర్మాణ సంవత్సరంగా తీసుకోవాలని వేణుగోపాల్ అన్నారు. బ్లాక్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు.



# రెండేళ్ల బాలుడికి అసాధారణంగా పెరిగిన కిడ్నీ

**4 సెంటీమీటర్లు ఉండాల్సింది**
**20 సెం.మీ. స్థాయికి!**
**మూత్రనాళాలు మూసుకుపోయి**
**పొట్టలో చేరిన నీరు**
**గరస్థ శిశువుగా ఉండగానే మొదలైన సమస్య**
**పూర్తిగా పనిచేయకుండా పోయిన ఎడమ కిడ్నీ**
**కర్నూలు కిమ్స్‌లో లాప్రోస్కాపిక్ పద్ధతిలో తొలగింపు**

**కర్నూలు, పల్లె వెలుగు** ..రెండేళ్ల వయసున్న బాలుడికి కడుపు మొత్తం ఒకవైపు ఉబ్బిపోయి, తీవ్రమైన నొప్పితో బాగా ఇబ్బంది పడుతున్నాడు. ఒక కిడ్నీ పూర్తిగా పనిచేయకుండా పోవడంతో పాటు అది అసాధారణంగా పెరిగిపోవడం వల్లే ఈ సమస్య ఏర్పడింది. ఆ బాలుడికి చికిత్స చేసిన కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి చెందిన యూరాలజీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు, ఆండ్రాలజిస్టు, సంతానసాఫల్య నిపుణుడు డాక్టర్ వై.మనోజ్ కుమార్ ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు తెలిపారు. “కర్నూలు ప్రాంతానికి చెందిన రెండేళ్ల బాలుడికి పుట్టక ముందునుంచే, అంటే గరస్థ శిశువుగా ఉండగానే సమస్య ఉంది. అతడి ఎడమ కిడ్నీ పనిచేయడం లేదు. దానికితోడు సాధారణంగా రెండేళ్ల వయసులో అంటే కిడ్నీ పరిమాణం 4 సెంటీమీటర్లు ఉండాలి. కానీ అది అసాధారణంగా పెరిగిపోయి 20 సెంటీమీటర్ల స్థాయికి చేరుకుంది. అది మూత్రనాళాన్ని కూడా నొక్కేయడంతో అవి మూసుకుపోయాయి. దానివల్ల నీరంతా పొట్టలోకి చేరి పొట్ట ఒకవైపు బాగా ఉబ్బిపోయి, బాలుడికి కడుపునొప్పి తీవ్రంగా వచ్చేది. అతడి తల్లిదండ్రులు ముందుగా ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లి, అక్కడి వైద్యుల సూచన మేరకు కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ అవసరమైన పరీక్షలన్నీ చేసిన తర్వాత.. పనిచేయకుండా, ఇబ్బంది పెడుతున్న కిడ్నీని తొలగించడమే మంచిదని నిర?యించాం. అయితే బాలుడి వయసు రెండేళ్లు మాత్రమే కావడంతో ఓపెన్ సర్జరీ కాకుండా లాప్రోస్కాపిక్ పద్ధతిలో చేయాలని భావించాం. కేవలం ఒకటి, ఒకటిన్నర సెంటీమీటర్ల మేర చిన్న కోతలు మాత్రమే పెట్టి. వాటి ద్వారా పాడైన కిడ్నీ మొత్తాన్ని తొలగించాం. దానికిముందు పొట్టలో చేరిన నీటిని తీసేశాం. ఇప్పుడు ఉన్న ఒక్క కిడ్నీ బాగా పనిచేస్తోంది. దాంతో బాలుడికి మూత్రవిసర్జన సాధారణంగా అవుతోంది. శస్త్రచికిత్స చేసిన రెండోరోజే బాలుడిని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశాం. ఈ బాబుకు ఒక్కటే కిడ్నీ ఉన్నా వచ్చిన ఇబ్బందేమీ లేదు. ఆడుకోవచ్చు, స్కూలుకు వెళ్లొచ్చు, అన్ని పనులూ చేసుకోవచ్చు. అయితే పెద్దవయసు వచ్చిన తర్వాత బీపీ, మధుమేహం లాంటివి ఏమైనా వస్తే మాత్రం సాధారణ వ్యక్తుల కంటే ఇలాంటి వారికి ముప్పు ఎక్కువగా ఉంటుంది. అందువల్ల అలాంటి పరిస్థితుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి” అని డాక్టర్ వై.మనోజ్ కుమార్ వివరించారు





## స్మార్ట్ మీటర్ల నిలిపివేయాలి

### -అదాని తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి

### -సిపిఎం డిమాండ్

**నంద్యాల ప్రతినిధి. జనవరి 07 . పల్లె వెలుగు** ):వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన నియంత్రణ మండలి ప్రభుత్వం,పంపిణీ సంస్థల ప్రతిపాదనలను గుడ్డిగా ఆమోదించడం, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోపోవటం బాధాకరమని,ఇప్పటికైనా గతంలో వేసిన భారాలు రద్దు చేయాలని, కొత్త భారాలు వేయవద్దని,స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని, అదానీ సంస్థతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని కోరుతున్నామని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈఆర్సి కి ఫిర్యాదు చేయాలని కోరుతూ విద్యుత్ ఏఈ సుబ్బారావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు తోట మద్దులు, వీటితో పాటు పార్టీ కార్యకర్తలు 10మంది పాల్గొనడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దోచిపెట్టండి అని చెప్పిందే వేదంగా భావించి ఆదాని సంస్థ అయినా సెకితో విద్యుత్ ఒప్పందాలను కుదుర్చుకుని రాష్ట్ర ప్రజల పైన విద్యుత్ చార్జీల భారాన్ని ట్రూ అప్ చార్జిల, సర్ చార్జీల పేరుతో లక్ష కోట్లకు పైగా భారాన్ని వేయడం తగదని, గతంలో వైసిపి చేసిన ఒప్పందాల వలనే ప్రజల పైన భారాలు పడుతున్నాయని, వైసిపి పై నెట్టి వేయడం తగదని రాష్ట్ర ప్రజల శ్రేయస్సు నిజంగా కోరితే తమిళనాడు ప్రభుత్వం మాదిరిగా ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను బిగించవద్దని ఇప్పటికే పెరుగుతున్న బారాలను ప్రజలు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని, మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు చందంగా మళ్లీ విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజల పైన వేయడం సరైనది కాదని అన్నారు.విద్యుత్ నియంత్రణ మండలికి సిపిఐ(యం) తెలిపిన అభ్యంతరాలు అభిప్రాయాలు ముఖ్యమైనవి ఈ క్రింది విధంగా ఉన్నాయని తెలిపారు.2025-26 సంవత్సరంలో భారాలు లేవంటూనే సర్దుబాటు చార్జీల ద్వారా వేలాది కోట్ల రూపాయల భారం ముందుగానే మోపారు. భవిష్యత్తులో కూడా మరింతగా మోపటానికి సిద్ధమవుతున్నారు.పంపిణీ సంస్థలు విద్యుత్ మిగులు, భవిష్యత్తు అవసరాలపై తప్పులు తడకలతో అంచనాలు రూపొందిస్తున్నారు.2024 -25 సంవత్సరంలో సంస్థల ప్రతిపాదనలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని అనుభవం తెలుపుతున్నది.బడా కంపెనీలకు మేలు చేసే విధంగా ప్రైవేట్ సంస్థల నుండి విద్యుత్ కొనుగోలు చేసేందుకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు అంచనాలు రూపొందిస్తున్నారు.ప్రభుత్వం చెల్లించవలసిన సబ్సిడీలను కుదించి చూపి భవిష్యత్తులో సర్దుబాటు చార్జీలపై భారం మోపటానికి వాస్తవ విరుద్ధ ప్రతిపాదనలు ప్రజల ముందు ఉంచుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, కార్పొరేట్లకు మేలు చేసే చర్యల వలన ప్రజలపై విద్యుత్ భారాలు పడుతున్నాయి.రెన్యువబుల్ ఎనర్జీ పేరుతో అధిక రేట్లతో అవసరానికి మించి విద్యుత్ కొనుగోలు చేయటం వల్ల వేలాది కోట్ల రూపాయల భారం పడుతున్నది. ఈ భారాలను ప్రజల పైన వేయకుండా ప్రభుత్వం వెంటనే అన్ని ఒప్పందాలను రద్దు చేసుకొని ప్రజల పైన ఉన్న చిత్తశుద్ధిని నేర్పించుకోవాలని లేకుంటే ప్రజల తిరుగుబాటుకు ప్రభుత్వం రుచి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

**సమస్యల పరిష్కారానికి బాధితులకు భరోసా.**



**మంగళగిరి చీఫ్ బ్యూరో జనవరి 8,పల్లె వెలుగు** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదికలో కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష?ప్రసాదు బుధవారం పాల్గొన్నారు. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అందరి సమస్యలను ఓపిగ్గా విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతానని బాధితులకు భరోసా ఇచ్చారు. ఆయా అర్జీలను సమస్యను బట్టి ఆయా శాఖలకు పంపుతామని పేర్కొన్నారు. మాజీమంత్రి పీతల సుజాత , తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 8 పల్లె వెలుగు** నగరపాలక సంస్థ పరిధిలోని మూడవ వార్డు పోస్టల్ కాలనిలో ప్రజల ఫిర్యాదులను బుధవారం ఉదయం కమిషనర్ ఎన్.మౌర్య క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే సమస్యలను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలిస్తున్నారు. ఈ మేరకు బుధవారం ఉదయం పోస్టల్ కాలని లో రోడ్లు, డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. అలాగే అభివ ృద్ధి పనులకు అంచనాలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే డ్రెయినేజీ కాలువల్లో ఎప్పటి కప్పుడు మురుగు, చెత్త తొలగించి మురుగునీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, ఉన్నారు.

## యూనిమాల్ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన: రాష్ట్ర మంత్రి సవిత

**విశాఖపట్నం చీఫ్ బ్యూరో జనవరి 8పల్లె వెలుగు**


రామానాయుడు స్టూడియో పక్కన యూనిమాల్ కు కేటాయించిన 5 ఎకరాల స్థలాన్ని బుధవారం రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత. పరిశీలించారు ఈ సందరేగా యూనిటీ మాల్ నిర్మాణ ప్లాన్ గురించి అడిగి తెలుసుకుని , భవిష్యత్తు అవసరాలను ద ృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని మంత్రి సవిత ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు



# ముక్కోటి ఏకాదశి మహోత్సవములు

### శ్రీ మద్దిలేటి స్వామి వారి దేవస్థానం





**బేతంచెర్ల జనవరి 8 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామము పరిధిలో వెలసిన , ప్రముఖ వైష?వ క్షేత్రం శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానం నందు,ఈనెల 8 వతేది నుండి 11 వ తేది వరకు ముక్కోటి ఏకాదశి మహోత్సవములను అత్యంత వైభవోపేతంగా, దేవాలయ అధికారులు, దేవస్థాన వేద పండితులు, ఆలయ అర్చకులచే నిర్వహింప బడునని ఉప కమిషనర్ మరియు శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం.రామాంజనేయులు తెలిపారు. బుధవారం రాత్రి 7 గంటలకు, హనుమద్ వాహనం పై శ్రీ స్వామి వారి ఊరేగింపు జరుగును.రాత్రి 9 గంటల నుండి ఘంటసాల సంగీత విభావరి గుంతకల్లు వారిచే,వివిధ పాటల రసమయ ఆలాపన కార్యక్రమము మరియు శ్రీ సాయి ఆర్కెస్ట్రా ఈవెంట్స్,నంద్యాల వారిచే,వేషధారణలు నిర్వహిస్తారు.9వ తారీకు గురువారం ఉదయం 6 గంటల నుండి విశ్వ క్షేనారాధన,పుణ్యాహ వచనము,శ్రీ స్వామి అమ్మ వార్ల ఉత్సవమూర్తులను స్నపన తిరుమంజనము,తదుపరి శ్రీ స్వామివారికి ప్రీతికరమైన సుదర్శన హెూమము,నివేదన, మహా మంగళహార తివేద స్వస్తి, శాత్తుమొరై తీర్థ ప్రసాద వినియోగము, సాయంత్రం 4 గంటల నుండి మంటపారాధన, దీక్షా హెూమము, ప్రత్యేకంగా దేవస్థాన విధ్వాంసులచే నాద స్వర కచేరి, తదుపరి విశేష పుష్పాలంకరణ,గజ వాహనము పై శ్రీ స్వామి అమ్మవార్ల వేంచేపు,చివరగా వేద స్వస్తి,మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగము,రాత్రి 7 గంటల నుండి గజన వాహనంపై శ్రీ స్వామివారి ఉత్సవమూర్తి ఊరేగింపు, అనంతరం గురువారం రాత్రి 9 గంటల నుండి భక్త చింతామణి గొప్ప పౌరాణిక నాట్య ప్రదర్శన మొదలగు కార్యక్రమాలు నిర్వహింతురని తెలిపారు. అందువల్ల, ఈ కార్యక్రమాలలో,అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని, శ్రీ స్వామి అమ్మవార్ల క ృపకు పాత్రులు కాగలరని, ఉప కమిషనర్ మరియు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలియజేశారు.

## మద్ధిలేటీ స్వామిక్షేత్రంలో పుష్య శుద్ధ ఏకాదశిన ఉత్తర ద్వారదర్శనము.




నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు ఈ నెల 10 వతేది శుక్రవారం నాడు, ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం తెల్లవారుజామున 3 గంటల 30 నిమిషాల నుండి, శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి ధ్రువమూర్తికి మహెూస్నపన తిరు మంజనం,చందనాలంకారణ సేవ, విశేష పుష్పాలంకరణ జరుగును. తదుపరి 4 గంటల 30 నిమిషముల నుండి శ్రీ స్వామి అమ్మవార్లకు వేంచేపు,ప్రత్యేకంగా ఉత్తర ద్వార దర్శనము ఉదయం 10 గంటల%ఎ%నుండి కళ్యాణ వేదిక వరకు ఉత్సవ మూర్తుల ఊరేగింపు జరుగును.అనంతరం అభిజిత్ లగ్న శుభ పుష్కరాంశమందు, శ్రీ భూ- నీలా సమేత ఘణ మద్దిలేటి నరసింహ స్వామి వార్ల,శాంతి కళ్యాణ మహెూత్సవము నీ రాజనము, తీర్థ ప్రసాద వినియోగము జరుగును. సాయంత్రం 4 గంటల నుండి ఆర్ ఎస్.రంగాపురం పురవీధుల గుండా, అలంకరణలతో, విధ్యుత్ కాంతుల శోభతో, వివిధ మంగళ వాయిద్యాల నడుమ, చెక్క భజనలు, కోలన్న దళాలతో వివిధ వేషాధారణాల మధ్య ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథం నందు, శ్రీ స్వామి అమ్మవార్ల రథోత్సవం ను నిర్వహించబడును. అలాగే 11వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి చతుస్థానార్చన,బలిహారణ, మహా పూరా?హుతి, మహా కుంభ ప్రోక్షణ అనంతరం ముక్కోటి ఏకాదశి మహెూత్సవంలో ముఖ్య ఘట్టము చక్రస్నానము ఉదయం 10 గంటల నుండి మద్దిలేరు వాగు కోనేరు నందు నిర్వహించబడును. సాయంత్రం 5:30 నుండి మద్ది లేటీ వాగు కోనేరు నందు,అత్యంత రమనీయంగా, విద్యుత్ కాంతుల శోభతో, వివిధ అలంకరణలతో, శ్రీ స్వామి అమ్మవార్ల తెప్పోత్సవము కన్నుల పండువగా, భక్తులు, అధికారులు, వేద పండితులు, అర్చక పరివారంతో, అంగ రంగ వైభవోపేతంగా నిర్వహించబడును. భక్తులు ప్రజలు ఈ ముక్కోటి ఏకాదశి మహెూత్సవములలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల క ృపకు పాత్రులు ఆగుదురని ఉప కమిషనర్ శ్రీ మద్ధిలేటీ దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు తెలిపారు



# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో అడవి బిడ్డలకు విద్యుత్ వెలుగులు



## 45 ఏళ్ల తర్వాత చెంచు గూడెంలలో చీకటిని తరిమిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**కొత్తపల్లి : జనవరి 08 పల్లె వెలుగు** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వెలుగులు ప్రసాధించేందుకు, శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం శ్రీశైలం బ్యాక్ వాటర్ లో ముంపుకు గురై జన్మభూమిపై మమకారంతో ఏట్లో గ్రామాలు మునిగిపోయిన ఏటి ఒడ్డున ( క ృషా?నది ఒడ్డున ) ఎతైన నల్లమల అరణ్యంలో రోడ్డు మార్గం లేకున్నా చిమ్మ చీకటి కమ్ముకున్నా ఏట్లో చేపలు పట్టుకొని వాటిని అమ్మి 1980 నుంచి చీకటి జీవనం కొనసాగిస్తున్న అడవి బిడ్డలకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశా జ్యోతిలా నిలబడ్డారు. నంద్యాల జిల్లా కేంద్రానికి 110 కిలోమీటర్లు దూరం, క ృషా?నది ఒడ్డున నల్లమల అరణ్యంలో క్రూర మ ృగాలు, విషసర్పాల మధ్య కనీసవసతులు కరువై జీవిస్తున్న అడవి బిడ్డలు ( గిరిజనతెగ ) చెంచులకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యుత్ వెలుగులు అందించారు. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సిద్దేశ్వరం, జానాలగూడెం, బలపాలతిప్ప చెంచుగూడెంలకు తారురోడ్డు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 4.40 కోట్లు మంజూరు చేయించారు. అడవిలో 7.10 కిలోమీటర్లు దూరం తారురోడ్డు నిర్మాణం, సంగమేశ్వరం నుంచి జానాలగూడెం వరకు 11 కిలోమీటర్ల దూరం రోడ్డు వెంట, గూడెంలలో అంతర్గతంగా వేసేందుకు 287 విద్యుత్ స్థంబాలు, 4 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు, చెంచు గూడెంలలో వీధిదీపాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిధులు మంజూరు చేయించారు. ప్రధాన మంత్రి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం (పిఎం-తన్మాన్ ) క్రింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మూడు చెంచుగూడెంలలో విద్యుత్ సరఫరా, గిరిజనుల ఇళ్లకు ఉచిత కరెంట్ కనెక్షన్, గూడెంలలో అంతర్గత వీధిదీపాల ఏర్పాటుకు మరో కోటి యాభై లక్షల రూపాయలు ఎంపీ శబరి మంజూరు చేయించారు.

కరెంటు లోఓల్టేజి సమస్య పరిష్కారం కోసం మండల కేంద్రమైన కొత్తపల్లిలో 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్, శివపురం గ్రామంలో 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్, మంజూరు చేయించారు. ఈ విద్యుత్ సరఫరా మంజూరు వల్ల సిద్దేశ్వరం చెంచుగూడెంలో 40 కుటుంబాలు, బలపాలతిప్ప గూడెంలో 30 కుటుంబాలు, జానాలగూడెంలో 60 కుటుంబాలు, మొత్తం 130 చెంచుకుటుంబాల ఇళ్లకు కరెంటు సరఫరా జరిగింది. తారురోడ్డు, విద్యుత్ సరఫరా పనులు ప్రభుత్వ అధికారులు మొదలు పెట్టారు. విద్యుత్ పనులు శరవేగంగా పూర్తి చేసి చెంచు గూడెంలకు విద్యుత్ వెలుగులు ప్రసరింపజేసేందుకు సిద్ధంగా ఉన్నారు.జానాలగూడెం వాసులు తిక్కస్వామి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు లేక అడవిలో కాలినడకన గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు 11 కిలోమీటర్లు ప్రయాణం చేసేవారమని, అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లాలంటే బుట్టలు, మరపడవల్లో తెలంగాణ వైపు సోమశిలకు గాని, ఇటు ఏట్లోనే



ముచ్చుమర్రి, కపిలేశ్వరం ఒడ్డుకు వెళ్లి వైద్యం చేయించుకునేవారమని, రేషన్ బియ్యం కోసం బుట్టల్లో కపిలేశ్వరం ఒడ్డుకు వెళ్లి డీలర్ వద్ద రేషన్, ఇతర నిత్యావసరం వస్తువులు తెచ్చుకునేవారమని వివరించారు. పలుమార్లు మా కష్టాలు తెలుసుకునేందుకు మా గూడెంలకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మీ చెంచుగూడెంల ప్రజల కష్టాలకు పరిష్కారం లభిస్తుందని చెప్పేవారని, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కూతురే ఎంపీ గా రావడం, మా చెంచుగూడెంలకు ప్రధాన రహదారి, కరెంట్ సరఫరాకు ఏకంగా రూ. 6 కోట్లు మంజూరు చేయించి కరెంటు పనులు పూర్తి అయ్యాయని, ఆరు నెలల్లో తారుతో ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి అవుతుందని అధికారులు చెప్పారన్నారు.

అయితే మా గూడెంలలో ప్రధాన సమస్య సాగుభూమి సమస్య అని, 40 ఏళ్లుగా ఏట్లో ( క ృషా?నదిలో ) నీరు తగ్గాక పంటలు సాగుచేసుకొని గ్రామాలను నమ్ముకొని జీవించేవారమని. గత వైసీపీ పాలనలో కొందరు స్వార్థపరుల కారణంగా భూములు సాగుచేసుకోకుండా అడ్డుకోవడంతో సాగుభూముల్లో ముళ్ల చెట్లు పెరిగి అడవిలా తయారు అయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా కలెక్టర్, ఎంపీ బైరెడ్డి శబరమ్మలు మా సాగుభూముల సమస్య పరిష్కారం చేస్తారన్న నమ్మకాన్ని తిక్కస్వామి, వెంకటేశ్వర్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అధికారులు లేక ప్రజలకు ఇక్కట్లు



**కొత్తపల్లి:జనవరి 08 పల్లె వెలుగు** మండలంలోని ఎర్రమఠం గ్రామపంచాయతీ లో ఉన్న సచివాలయానికి పూర్తిస్థాయి అధికారులు లేక ప్రజలు ఇక్కట్లు గురవుతున్నారని నాగంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీకి అధికారులు లేక ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదు అన్నారు సచివాలయంలో పనిచేసేందుకు సుమారు పదిమంది అధికారులు ఉండాల్సిందిగా నలుగురు అధికారులు ఉండడం ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి అన్నారు. కనీసం ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే గ్రామానికి వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి ఉండాల్సినప్పటికీ ఇన్చార్జి లే ఉండడం ద్వారా ప్రజలు పలు సమస్యలపై కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఫలితం లేదు అన్నారు. మా గ్రామం నుంచి ముగ్గురు జడ్పిటిసిలు ఎన్నిక కావడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా అధికారులకు దూరంగా అడవులకు సమీపంలో ఉన్న మా గ్రామ పంచాయతీలో ఎక్కువ చెంచు గిరిజనులు ఉన్నారన్నారు. బలపాల తిప్ప సిద్దేశ్వరం జానాల గూడెం గ్రామాల్లో ఉన్న చెంచులు, ప్రజలు సమస్యల పరిష్కారం నిమిత్తం సుమారు 15 కిలోమీటర్లు వచ్చిన ఫలితం లేదు అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మా పంచాయతీలో ఇన్చార్జి అధికారుల నుంచి పూర్తిస్థాయి అధికారులను నియమించి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి వెంకట సుబ్బారెడ్డి వేదమూర్తి మద్దిలేటి గ్రామస్తులు ఉన్నారు

# ముక్కోటి వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న దేవాలయాలు.

**సిరివెళ్ల. పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం నందు

శుక్రవారం అనగా పదవ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని జరుపుకోవాలని, ఆరోజున వేకువ జామునె ఐదున్నర గంటలకు శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి యొక్క దర్శనాన్ని ఉత్తర ద్వారంద్వారా దర్శనం చేసుకోవాల్సిందిగా కోరుచూ స్వామి వారి యొక్క దివ్య ఆశీస్సులు పొందగలరని కోరుకుంటూ ఉన్నాం. ఆ తర్వాత తీర్థప్రసాదాలు స్వీకరించి సాయంకాలం ఆరున్నర గంటలకు విషు? సహస్ర పారాయణం కూడా ఉంటుంది. కనుక ప్రతి ఒక్కరూ గమనించగలరని ప్రార్థన. వచ్చే సోమవారం భోగి పండుగ మంగళవారం సంక్రాంతి జరుపుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. మంగళవారం రోజు సంక్రాంతి పర్వదినాన ఉదయం సుప్రభాత సేవ మొదలుకొని సాయంకాలం నాలుగు గంటలకు శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారు అశ్వవాహనంపై పార్వేట మహొూత్సవానికి బయలుదేరుతారు. కనుక గ్రామ ప్రజలందరు విరివిగా పాల్గొని స్వామి వారి యొక్క క ృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాం.



# ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్లు ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు. జనవరి 08 . పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్లు ఉద్యోగుల సంఘం – నెల్లూరు జిల్లా శాఖ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను నెల్లూరు నగరంలోని జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగశేఖర్ చేతులు మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ తో పాటు రీ సర్వే లో కావాల్సిన లాప్టాప్, స్టేషనరీ, టీఏ బిల్,రోవర్లు వంటి సమస్యల గురించి మెమొరాండం ఇవ్వడం జరిగంది. ఈ కార్యక్రమంలో సంఘం తరుపున రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హచ్.అంకయ్య, జిల్లా అధ్యక్షుడు బి. లక్ష్మ నంద,ఆటలు మరియు సాంస్కృతిక సెక్రటరీ షేక్ మన్సూర్ , ఈసీ లోమెంబర్ ఏస్.గోపాల్ క ృష?, ఆఫీసు సభ్యులు మరియు గ్రామ సర్వేయర్లు పొల్గనడం జరిగింది.



# మృతి పట్ల సంతాపం తెలిపిన రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**పల్లె వెలుగు డిసెంబర్ 08** డోన్ పట్టణం, పాతపేటలో ఐ.ప్రభాకర్ గుండెపోటు తో మరణించడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ప్రభాకర్ భౌతిక కాయాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపుతూ మీకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ధర్మవరం మన్నే చిన్న నాగిరెడ్డి, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు.

# ఎస్పిజి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయరాలు జీవలత కి సన్మానం




**నంద్యాల ప్రతినిధి. జనవరి 08. పల్లె వెలుగు** భారత దేశం మొదటి మహిళ ఉపాధ్యాయరాలు, మహిళల కోసం మొదటి పాఠశాలను స్థాపించిన సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుతుంది, జనవరి 3 వ తారీఖున ప్రతిభ గల వారిని ఉత్తమ ఉపాధ్యాయునులకు అవార్డులు ఇస్తారు,ఎస్పిజి పాఠశాల యొక్క ప్రధాన ఉపాధ్యాయిని యం.ఎఫ్.యస్. జీవలతని నూనెపల్లె మున్సిపల్ హై స్కూల్ నందు మధ్యాహనం 2 గంటలకు ఉపాధ్యాయ సంఘం వారు సన్మానించారు.ఈ విషయం తెలిసిన స్ఎంసి కమిటీ సభ్యులు ఎస్పిజి హై స్కూల్ ఆవరణలో ప్రధాన ఉపాధ్యాయరాలు జీవలతని సన్మానించడం జరిగింది,కమిటీ చైర్ పర్సన్ యం. జ్యోతి, వైస్ చైర్మన్ దూదేకుల హుస్సేన్ సా, సభ్యులు కె. ఆశీర్వాదమ్మ, షేక్. మోబిన, షాజహా, భాను స్వచ్చంద సంస్థ అధ్యక్షులు ఎస్పిజి హై స్కూల్ పూర్వ విద్యార్థి ఎస్ఎంసి కో అప్టెడ్ మెంబెర్ లయన్ దనాల రవికాంత్ బాబు, యం. యఫ్. ఎస్.జీవలత ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మరియు స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.


# అయోధ్య రామాలయం ప్రధమ వార్షికోత్సవం బ్యానర్ విడుదల



**కర్నూలు. జనవరి 08 . పల్లె వెలుగు**

కర్నూల్ లో ని జమ్మి చెట్టు దగ్గర లలితాపీఠం లో అయోధ్య రామాలయం ప్రధమ వార్షికోత్సవం బ్యానర్ విడుదల చేయడం జరిగినది ఈ కార్యక్రమం శ్రీ సీతారాములకల్యాణ మహొూత్సవసమితి ఆధ్వర్యంలో జరిగినది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సద్గురు మేడా సుబ్రహ్మణ్యం గారు లలితా పీఠం హాజరయ్యారు అధ్యక్షులు కిష్టన్నా గారు గౌరవ అధ్యక్షులు డాక్టర్ మొక్షేశ్వరుడు మాభలేష్ నాగోజీ ఉపాధ్యక్షులు చల్ల దామోదరరెడ్డి నటేష్ అచ్చి నరసింగరావు %ంజ% నారాయణరెడ్డి లక్ష్మయ్య రామచంద్ర శ్యామ్ హాజరయ్యారు 11వ తేదీ సాయంత్రం 3గంటలనుండి లక్ష రామజపం 4నుండి శోభయాత్ర 1టౌన్ కొండారెడ్డి భురుజు గోశాల రాజవిహార్ %తీఎ% డిపో ప్రక్కన రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రసాద వితరనతో పూర్తవు తుంది చల్ల దామోదరరెడ్డి



# రుయా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుకు అన్ని విధాల చర్యలు



## పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్యం అందించాలనే ప్రభుత్వ ఉన్నత ఆశయానికి అనుగుణంగా వైద్య సేవలు అందించాలి :జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 8 పల్లె వెలుగు** రుయా ఆసుపత్రిలో మెరుగైన పలు సౌకర్యాల ఏర్పాటుకు కమిటీ ఆమోదిస్తూ, పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్యం అందించాలనే ప్రభుత్వ ఉన్నత ఆశయానికి అనుగుణంగా వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్వీ వైద్య కళాశాల పాలన భవనం కానారేన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చైర్మన్ హెూదాలో అధ్యక్షత వహించి సంబంధిత కమిటీ సభ్యులతో సమీక్షలో పాల్గొని రుయా ఆసుపత్రి అభివ ృద్ధి సొసైటీ సమావేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్ వి ఆర్ ఆర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో నగరపాలక సంస్థ ఎన్.మౌర్య, ఎస్.వి. మెడికల్ కళాశాల పిన్సిపాల్ డా.పి.ఎ. చంద్రశేఖరన్, ఎ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి. ఎం.శివరామి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డా? వి.బాలక ృష? నాయక్, తిరుపతి జిల్లా ఆరోగ్య %఑% వైద్యాధికారి, డా? ఎస్. ఆనంద మూర్తి, జిల్లా డి.సి.హెచ్.ఎస్. మరియు రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా? జి రవి ప్రభు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు వారి సిబ్బంది, ఇంజనీర్లు మరియు ఇతర అధికారులు సమన్వయంతో పనిచేసి ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ రవి ప్రభు మెంబర్ కన్వీనర్ హెూదాలో ముందుగా గత సమావేశంలో తీసుకున్న నిర?యాలపై తీసుకున్న చర్యలను కమిటీకి వివరించారు. అనంతరం అజెండా అంశాలపై కమిటీకి నివేదించారు. కమిటీలో మునుపటి హెచ్ డి ఎస్ సమావేశం (18-10-2024) నాడు తీసుకొన్న తీర్మానాల స్థితిని తిరిగి సమీక్ష నిర్వహించగా మునుపటి సమావేశములో చర్చించిన విషయాలు దాదాపు పూర్తిగా అయ్యాయని తెలుపగా మిగిలిన



వాటిని త్వరగా పూర్తి చేయవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా నేటి బుధవారం సమీక్షలో తీసుకున్న నిర?యాలు...డైట్ కాంటీన్ వద్ద పారిశుధ్య పైప్ లైన్స్ రిపైర్స్ మరియు ఇతర మరమ్మతులు కోసం రూ. 2.50 లక్షలు కేటాయించుటకు ఆమోదము తెలపడమైనది. గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ నందు భవన మరియు ఇతర మరమ్మతులు కోసం రూ. 7.50 లక్షలు కేటాయించుటకు ఆమోదము తెలపడమైనది. అలాగే టీబీసీ మరియు డి.ఎస్.టి లాబరేటరీలో మరియు ఇతర మరమ్మతులు కోసం రూ. 9.50 లక్షలు కేటాయించుటకు ఆమోదము తెలపడమైనది. అవసరం మేరకు కార్యాలయము నందు పనిచేయు సిబ్బందికి కంప్యూటర్స్ మరియు యుపిఎస్ కొనుగోలు చేయుటకు ఆమోదము తెలిపారు. పిడియాట్రిక్ సర్జరీ %ూ% నందు అనస్తీషియా వర్క్ స్టేషన్ కొనుటకు రూ. 1.35 లక్షలు కేటాయించుటకు కమిటీ ఆమోదించింది.

%×జఖ% మంచాలు- 10 కొనుటకు ఆమోదము తెలుపడమైనది. హెచ్.డి.యస్ చైర్మన్ హెచ్ డి ఎస్ కమిటీ కొరకు ఇద్దరు సభ్యులను ఎన్నుకోవడము జరిగినది.

ఈ కార్యక్రమంలో పలు విభాగాల వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సామాజిక పెన్షన్లు తనిఖీ చేసిన జిల్లా వైద్య బృందం



**పాములపాడు జనవరి08 పల్లె వెలుగు** పాములపాడు మండలంలో జిల్లా కలెక్టర్-జి.రాజకుమారి గణియా, డి ఎం హెచ్ ఓ-వెంకటరమణ ల ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోని సామాజిక పెన్షన్లను తనిఖీ చేయడానికి నంద్యాల జిల్లా వైద్య బ ృందం మరియు మండల వైద్య అధికారి గులాబ్ షా ల ఆధ్వర్యంలో తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అన్నీ గ్రామాలలో ఉన్నటువంటి మంచానికే పరిమితమైన వివిధ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ అమౌంట్ నిజంగా తీసుకున్నారా లేదా అని వైద్య బ ృందం సివిల్ సర్జన్ డాక్టర్-నాగార్జున రెడ్డి, డాక్టర్- పవన్ కుమార్, పిహెచ్సి వైద్యాధికారిణి-గులాబ్ షా అడిగి తెలుసుకుని, పెన్షన్ రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. అంతా మంచానికే పరిమితమైన పేసెంట్స్ కాబట్టి ఈ పెన్షన్ అంద ౕరికి వర్తిస్తుందని డాక్టర్ ల బ ృందం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పంచాయతీ సెక్రటరీ లు- క ృష? ప్రియా, ప్రేమ్ కుమార్, గ్రామ సచివాలయాల వెలోరే అసిస్టెంట్లు సాయి ప్రసన్న, రఫీ, ఏఎన్ఎంలు చెలిమిల్ల గ్రామ సచివాలయం ఏఎన్ఎం-వేల్పుల.శ్వేత, క ృష? వేణి, మూర్తుజాబీ,రవణమ్మ, ఎంఎల్ హెచ్ పీ- ప్రియాంక, అన్నీ గ్రామాల ఆశా వర్కర్స్, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెమ్యూరిటీ పై వర్క్ షాప్




**నంద్యాల ప్రతినిధి. జనవరి 08 .పల్లె వెలుగు** పాణ్యం శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెమ్యు0చీ అంశం పై 25 రోజుల వర్క్ షాప్ సి.యస్.ఇ విభాగం ఆధ్వర్యం లో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల అన్సిపల్ డా? యం.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ వేగవంతమైన డిజిటల్ మార్పుల యుగంలో, సైబర్ భద్రతను నిర్ధారించడం అత్యంత కీలకం ఈ వర్క్షాపు సురక్షితమైన మరియు భద్రమైన డిజిటల్ వాతావరణాన్ని ప్రోత్సహించే దిశగా ఒక ముందడుగు" అని తెలిపారు. ఈ వర్క్ షాప్ రీసోర్స్ పర్సన్ సావరీ మైండ్స్ సి.ఇ.డీ. బి.వై. అమిత్ కుమార్ మాట్లాడుతూ " ఈ వర్కషాపులో సైబర్ ముప్పులను గుర్తించడం, రిస్క్ మేనేజ్మెంట్ డేటా ప్రొటక్షన్ మరియు సైబర్ సెక్యూరిటీ లో కొత్తగా వస్తున్న టెక్నాలజీల వంటి విభిన్న అంశాలను కవర్ చేస్తుంది " అని తెలిపారు. ఈ కార్యక్రమానికి వి.లక్ష్మీ చైతన్య కోర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సి.యస్.ఇ. విభాగాధిపతి యస్. యండి. ఫరూక్ మరియు అధ్యాపక బ ృందం పాల్గొన్నారు.




# బానకచర్ల గ్రామంలో ఏఐవైఎఫ్ నూతన శాఖ ఏర్పాటు

**పాములపాడు జనవరి08 పల్లె వెలుగు** ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి-6వ తేదీ నుండి 9వ తేదీ తేదీ వరకు జరుగు సందర్భంగా మండలంలోని, బానకచెర్ల గ్రామంలో ఏఐవైఎఫ్ నూతన శాఖ ఏర్పాటు చేసేందుకు కార్యక్రమాన్ని ఆత్మకూరు సిపిఐ కార్యదర్శి టి.ప్రతాప్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి నాగరాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి- 6వ తేదీ నుంచి-9 వరకు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గ్రామ,మండల, నియోజకవర్గ జిల్లా మహాసభల నిర్వహణలో భాగంగా బా గ్రామ శాఖ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఫిబ్రవరి- 6 నుంచి 9వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లాలో జరగబోయేటువంటి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలో నెలకొన్నటువంటి నిరుద్యోగ సమస్యలపైన,ఖాళీగా ఉన్నటువంటి అన్ని రంగాల్లో పోస్టులను భర్తీ అంశంపైన,నిరుద్యోగులకు నిరుద్యోగ భ ృతి 5000 ఇవ్వాలనే అంశంపైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య,వైద్యం ఉపాధి అంశాలను ప్రధానం చేసి ఈ అంశాలపైన కూటమి ప్రభుత్వం దృష్టి సాధించాలని నాలుగు రోజులపాటు శ్రీకాకుళంలో జరగబోయేటువంటి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో చర్చించి ప్రభుత్వంపై పోరాటం నిర్వహించి సాధించుకోవడానికి ఏఐవైఎఫ్ నాయకత్వం ఉద్యమాలకు సిద్ధం కావడానికి ఈ మహాసభలు దోహదపడతాయని ఈ మహాసభల్లో యువజనులు వేలాదిగా పాల్గొని, జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ఏఐవైఎఫ్ నూతన




కమిటీ అధ్యక్షులుగా సుధాకర్, కార్యదర్శిగా సూర్యప్రకాష్, మరియు ఏడుగురు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శులు బానకచర్ల గ్రామశాఖ సురేష్, రాజేష్, సిపిఐ నాయకలు ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత ర్యాంక్ 1 సాధించిన జేశ్వంత్ ప్రతిభకు కొత్త నిర్వచనం



**నంద్యాల ప్రతినిధి. జనవరి 08 పల్లె వెలుగు** ):నంద్యాలకు చెందిన మహంకాళి జేశ్వంత్ అఖిల భారత బ్యాడ్మింటన్ అండర్-13 బాలుర సింగిల్స్ విభాగంలో నంబర్ 1 ర్యాంక్ను సాధించి తన ప్రతిభను మళ్ళీ మరోసారి నిరూపించుకున్నాడు.జేశ్వంత్ యొక్క ఈ అదుతేమైన విజయాన్ని ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ కె. వంశీధర్ ప్రత్యేకంగా అభినందించారు. జేశ్వంత్ అఖిల భారత స్థాయిలో నంబర్ 1 ర్యాంక్ సాధించడం ఎంతో గర్వకారణమని, ఇది రాష్ట్రానికే కాకుండా దేశానికీ గర్వించదగిన విషయం అని ఆయన పేర్కొన్నారు.వంశీధర్ మాట్లాడుతూ, జేశ్వంత్ సాధించిన ఈ ఘన విజయానికి వెనుక అతని అంకితభావం, క ృషి, పట్టుదల, శిక్షణ ప్రధాన కారణాలని అన్నారు. ప్రతి యువ క్రీడాకారుడు జేశ్వంత్ను ఆదర్శంగా తీసుకుని, అతనిలా కష్టపడి, అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించాలని వంశీధర్ ఆకాంక్షించారు. జేశ్వంత్ లాంటి ఆటగాళ్లు అందరికీ ఒక గొప్ప సూర్తిదాయక శక్తిగా ఉంటారని, యువత క్రీడా రంగంలో మరింత ముందుకు వెళ్లేందుకు ఆయన విజయగాథ ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే, నంది పైప్స్ బ్యాట్మెంటన్ అకాడమీ సభ్యులు మరియు కోచ్ నాగర్జున జశ్వంత్ను ప్రత్యేకంగా అభినందిస్తూ, అతని విజయాన్ని ఘనంగా ప్రశంసించారు. నంద్యాల ప్రాంతానికి చెందిన జేశ్వంత్ అఖిల భారత స్థాయిలో నంబర్ 1 ర్యాంక్ను సాధించడం ఆ ప్రాంతానికి ఒక గొప్ప గుర్తింపు తెచ్చిందని వారు పేర్కొన్నారు.జేశ్వంత్ విజయం కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా, తన కోచ్లు, తల్లిదండ్రులు, అకాడమీ, మరియు అతనికి సహకరించిన ప్రతి ఒక్కరి క ృషికి ఫలితమని తెలిపారు.

# టీడీపీ కార్యాలయంలో దివంగత నేత భూమ నాగిరెడ్డి ఘనంగా జయంతి వేడుకలు..



**చాగలమర్రి. జనవరి 08 .పల్లె వెలుగు** చాగలమర్రి గ్రామంలో స్థానిక పాత బస్టాండ్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష ఆధ్వర్యంలో పట్టణ టిడిపి నాయకులు దివంగత నేత భూమా నాగిరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు యం. ఎస్ అన్సర్ బాషా , కొలిమి హుస్సేన్ వల్లి , 4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు , ప్రచార కార్యదర్శి ముల్లా గఫార్, కామిశెట్టి రమేష్ , అలాంసా గారి హనీఫ్ , టైలర్ ఖాదర్ బాషా , ముల్లా అజీమ్ , కరిముల్ల , బారీక్ చామల్ మహబూబ్ బాషా , పార్టీ అభిమానులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ భూమా నాగిరెడ్డి కి నివాళి అర్పించిన సిరివెళ్ల ఎస్సీ కాలనీ భూమా అభిమానులు.

**సిరివెళ్ల..పల్లె వెలుగు** నంద్యాల మాజీ ఎంపీ స్వర్గీయ భూమా నాగిరెడ్డి 61వ జయంతి సందర్భంగా బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని భూమా ఘట్ట నందు సిరివెళ్ల ఎస్సీ కాలనీ భూమా అభిమానులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి స్నేహితుడుగా గొప్ప గురువుగా అత్యున్నతమైన నాయకునిగా ఇవాళ మా మధ్య లేకపోయినా వారి కుటుంబం వెంట మేమంతా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, కుమారు, రమేష్ తదితర భూమా అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్ పై దాడి చేసిన శివకుమారు పై నాన్ బేలబుల్ కేసు నమోదు చేయాలి

నంద్యాల ప్రతినిధి. జనవరి 08 పల్లె వెలుగు ):తమ్ము రాజు పల్లె అంగన్వాడి టీచర్ జయలక్ష్మి పై హత్య యత్నం చేసి గోరాతి ఘోరంగా కొట్టి హింసించిన శివకుమార్ పై నాన్బెలబుల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి ఏసురత్నం ఏ నాగరాజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బాల వెంకట్ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నిర్మలమ్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మందులు జిల్లా నాయకురాలు సునీత నాగరాణిలు జిల్లా అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు

ఈరోజు అనగా బుధవారం నంద్యాల పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి గవర్నమెంట్ హాస్పటల్ మీదుగా సాయిబాబా నగర్ వరకు వ్యాలీ నిర్వహించి సాయిబాబా నగర్ సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తమ రాజు పల్లె అంగన్వాడీ టీచర్ జయలక్ష్మి 15 సంవత్సరాల నుండి ఏ చిన్న పొరపాటు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తుందన ఆమెపై కచ్చ కటి ఆ గ్రామానికి చెందిన శివకుమార్ అనే వ్యక్తి స్థానిక అంగన్వాడి సెంటర్లో విధులు నిర్వహిస్తున్న జయలక్ష్మి పైన విచక్షణ రహితంగా దాడి చేసి కంటి పై ఆయుధంతో బలంగా కొట్టడం వల్ల కన్ను చూపు పోయే ప్రమాదం ఉందని అలాగే విచక్షణ రహితంగా కిందపడేసి కొట్టి




ఈడ్చుకుంటూ భయభ్రాంతులకు గురి చేసినటువంటి శివకుమార్ పైన కఠినాతి కఠినంగా శిక్షించాలని డ్యూటీలో ఉన్న ఒక మహిళ ఉద్యోగి పైన ఇలాంటి చర్యకు పాల్పడిన ఈడిగా శివకుమార్ పైన నాన్ బేలబుల్ కేసు నమోదు చేసి కఠినాతి కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకొని మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని వాళ్లు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు బుజ్జమ్మ, సారమ్మ, వరలక్ష్మి, రాధాకృష? వేణి, వెంకటమ్మ, అనురాధ, నిర్మల, సబిర, లక్ష్మీ కొండమ్మ, నీలిమ, కళావతి తోపాటు 100 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## హైందవ శంకరామం విజయవంత సభ.



సిరివెళ్ల. పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గల రామాలయం నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం గురించి అన్ని పరివార క్షేత్రాల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వైవి రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైందవ శంఖారావం సభకు మహానంది కండ నుండి ఎంతమంది పాల్గొన్నారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సభతో ప్రతి గ్రామంలో కూడా కొత్త కార్యకర్తలు ఏర్పడ్డడం జరిగిందని వారు తెలిపారు. ఈ హైందవ మహాసభలో పాల్గొన్న హిందూ బంధువులందరికీ కూడా వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బజరంగ్దళ్ టోలి రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ సిరివెళ్ల ప్రఖండ సహకార దర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి, క ృషా?రెడ్డి ఆర్ఎస్ఎస్ జనార్ధన్ రెడ్డి, కాశయ్య, ప్రసాద్, గో సంరక్షక్ నిరంజన్, చంద్ర తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ వర్గాలకు రూ.22.38 కోట్లు..







**బిసి వర్గాలకు రూ.39.61 కోట్లు..**
**బి.సి యేతర అల్పాదాయ వెనుకబడిన కులాలకు రూ.7.1 కోట్లు..**
**.స్వయం ఉపాధి, ఎం.ఎస్.ఎం.ఇ యూనిట్స్, గ్రూపు రుణాలుగా మంజూరు..**
**కాపు కార్పొరేషన్ కింద 694 యూనిట్లకు రూ.13.88 కోట్లు రుణాలు మంజూరు..**
**ఫిబ్రవరి నెలాఖరులోపుగా బ్యాంకర్లు నూరు శాతం రుణాలు గ్రౌండింగ్ చేయాలి..**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 8, పల్లె వెలుగు ఎస్సి, బిసి కార్పొరేషన్ల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు అందించే రుణాలను బ్యాంకర్లు నూరు శాతం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన బీసి, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా వివిధ వర్గాలకు మంజూరు చేసే రుణాలపై ఎస్సీ, బిసి కార్పొరేషన్లు, ఎల్ డి ఎం, డి ఆర్ డి ఎ, మెప్మా, పరిశ్రమల శాఖల అధికారులు, వివిధ బ్యాంకర్లుతో సమావేశమై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎస్సి, బిసి వర్గాల అభ్యున్నతికి స్వయం ఉపాధి, ఎం ఎస్ ఎం ఈ పథకాల కింద వివిధ రకాల సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఎస్సి, బీసీ వర్గాల అభ్యున్నతికి, వారు ఆర్థికంగా స్థిరపడేందుకు ఎస్సీ వర్గాలకు 714 యూనిట్స్ కు రూ.22.38 కోట్లు సబ్సిడీ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే సెర్ప్ ద్వారా 120 ఆటోలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. బిసీ వర్గాల స్వయం ఉపాధి పథకాలకు 1,901 మందికి రూ.36.49 కోట్లు, జనరిక్ మెడికల్ షాప్స్ ఏర్పాటుకు 39 యూనిట్స్ కు రూ.3.08 కోట్లు, అలాగే బి.సి యేతర వర్గాలకు చెందిన కమ్మ, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ మరియు ఇతర వెనుకబడిన కులాలకు స్వయం ఉపాధి పథకాలు కింద 215 మందికి రూ.3.73 కోట్లు, అలాగే జనరిక్ మెడికల్ షాప్స్ ఏర్పాటుకు 35 యూనిట్స్ కు రూ.2.92 కోట్ల సబ్సిడీ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు కాపు కార్పొరేషన్ ఎంఎస్ఎమ్ఈ పథకం 694 యూనిట్లను నెలకొల్పేందుకు రూ.13.88 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గాలకు మంజూరు చేసే రుణాల్లో మూడు, నాలుగు చక్రాల పాసింజర్ ఆటోలు, నాలుగు చక్రాల గూడ్స్ ట్రక్, పాడి గేదలు, ఆవులు, మేకలు, గొర్రెలు, హెూటల్ తో క్యాటరింగ్, శారీ పాలిషింగ్ మరియు రోలింగ్, బ్యూటీ పార్లర్, ఫోటో స్టూడియో మరియు టూరిజం ఫోటోషూట్, వెజిటబుల్ షాప్, సెల్ ఫోన్ రిపేర్ షాప్, ఫ్యాన్సీ షాప్, ఐస్ క్రీమ్ పార్లర్, మెటల్ బ్రాస్ యూనిట్, జనరిక్ మెడికల్ షాప్, మొబైల్ ఫుడ్ స్టాల్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టెక్స్టైల్ యూనిట్, పవర్ టిల్లర్, మినీ దాల్, రైస్ మిల్, ట్రాక్టర్ తదితర యూనిట్లు నెలకొల్పుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలను రూ.10 లక్షల వరకు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే బీసీ వర్గాలకు వివిధ షాపులు ఏర్పాటుకు, జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుకు సబ్సిడీ రుణాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఓబిఎంఎంఎస్ (%వాదీవీమీ%) పోర్టల్ నందు జనవరి 8 నుండి జనవరి 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 20 నుండి 24 వరకు మండల, మున్సిపల్ అధికారులు బ్యాంకర్స్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారన్నారు. జనవరి 26, 27 తేదీల్లో దరఖాస్తులు తిరస్కరణలు ఉంటే తెలియజేస్తారని, అలాగే లక్ష్యానికి అనుగుణంగా అవకాశం ఉంటే కొత్తవారిని చేర్చడం జరుగుతుందన్నారు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 12 వరకు వివిధ దశల్లో అనుమతి పొందిన అనంతరం బ్యాంకులకు డాక్యుమెంట్స్ సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 26 మద్య నియోజకవర్గాల వారిగా షెడ్యూల్ ప్రకారం రుణమాలలను నిర్వహించి ప్రజా ప్రతినిధుల ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, బిసి, బీసీ యేతర అల్పాదాయవర్గాల ప్రజలు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టిని చెందాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.విజయ ప్రకాష్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పుష్పలత, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్రప్రసాద్, డిఆర్డిఏ పిడి ఎంఎంఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, మెప్మా అధికారి నాని బాబు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులకు దర్శనాలు ఉండవు

### ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సామన్య భక్తులకు పెద్దపీఠ



తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 9 పల్లె వెలుగు జనవరి 9న భక్తులు సయంమనంతో టోకెన్లు తీసుకోవాలని విజ్ఞప్తి టోకెన్లు, టికెట్లపై నిర్దేశించిన తేది, సమయం ప్రకారం మాత్రమే దర్శనాలకు రావాలని భక్తులకు సూచన టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులకు దర్శనాలు ఉండవని టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు స్పష్టం చేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో బుధవారం ఉదయం ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులు తిరుమలకు వస్తే దర్శనాలు చేయించడం సాధ్యం కాదని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు పెద్దపీట వేసేందుకు పదిరోజుల పాటు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని చెప్పారు. జనవరి 9వ తేది తిరుపతిలోని 8 కేంద్రాల్లోని 90 కౌంటర్లలో, తిరుమలలో ఒక కేంద్రం(తిరుమల స్థానికులకు మాత్రమే)లోని 4 కౌంటర్లలో భక్తులకు 10, 11, 12వ తేదీలకు సంబంధించి 1.20 లక్షల ఎస్ఎస్డీ టోకెన్లు జారీ చేస్తామని, భక్తులు సంయమనంతో టోకెన్లు పొందాలని కోరారు. 13వ తేది నుండి 19వ తేది వరకు ఏరోజుకారోజు టోకెన్లు జారీ చేస్తామని వెల్లడించారు. పది రోజుల పాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంటాయి కాబట్టి భక్తులెవ్వరూ అధైర్యపడకుండా టోకెన్లు పొందాలని సూచించారు. భక్తుల ఆరోగ్య భద్రత ద ృష్ట్యా మాస్కులు ధరించి తిరుమలకు రావాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 10వ తేది ఉదయం 4.30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయని, ఆ దర్శనాలు పూర్తికాగానే 8 గంటలకు సర్వ దర్శనాలు ప్రారంభమవుతాయని చెప్పారు. వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర?రథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో ఊరేగుతారని, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు మలయప్పస్వామి వాహన మండపంలో భక్తులకు దర్శనమిస్తారి తెలిపారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందరరేగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పదిరోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్, వ ృద్ధులు, చంటిపిల్లలు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు చెప్పారు. తిరుమలలో వసతి గదులు తక్కువగా ఉన్న కారణంగా దర్శన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే క్యూలైన్లలోకి అనుమతిస్తామన్నారు. పదిరోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్ లైన్ బుకింగ్ రద్దు చేసి సీఆర్వో వద్ద సామాన్య భక్తులకు వసతి గదులు కేటాయిస్తామన్నారు. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు తమకు కేటాయించిన తేది, సమయానికే దర్శనానికి రావాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 7 లక్షల మందికి పైగా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకునేందుకుఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వీఐపీలకు జారీ చేసిన టికెట్లపై ముద్రించిన పార్కింగ్ వివరాల మేరకు తమకు కేటాయించిన సమయానికే వాహనాల్లో రావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల్లో, తిరుమలలో భక్తులకు ఇబ్బంది లేకుండా దాదాపు 3వేల మంది పోలీసులు, 1550 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. తిరుమలలో 2770 సీసీ కెమెరాలు, తిరుమల తిరుపతి %ూాణ% కౌంటర్లలో అదనంగా 50 కెమెరాలతో భద్రతా పర్యవేక్షించనున్నట్లు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా మంచినీరు, అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తామని చెప్పారు. విద్యుత్, పుష్పాలంకరణపై ప్రత్యేక ద ృష్టి పెట్టి మైసూర్ దసరా ఉత్సవాల్లో విద్యుత్ అలంకరణ చేపట్టే నిపుణులతో ఈ ఏడాది ప్రత్యేక విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూలైన్ల నిర్వహణ, పారిశుధ్యంపై ప్రత్యేక ద ృష్టి సారించామన్నారు. టీటీడీ సమాచార కేంద్రాలు, ఎస్వీబీసీ చానళ్లు, ఎస్వీబీసీ రేడియో, ఆల్ ఇండియా రేడియో, టీటీడీ వెబ్ సైట్స్, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా భక్తులకు అవసరమైన సమాచారాన్ని విస్తృత ప్రచారం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా తిరుపతిలోను, తిరుమలలోను అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాశ్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య భారతి ఉన్నత పాఠశాల నందు అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు







చాగలమర్రి. జనవరి 08 . పల్లె వెలుగు ):చాగలమర్రి గ్రామంలోని శ్రీ చైతన్య భారతి ఉన్నత పాఠశాల నందు 08వ తేది బుధవారం నాడు సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లల తల్లులచే నిర్వహించడ%శీ% జరిగింది. ముగ్గుల పోటీల కార్యక్రమంలో గెలుపొందిన వారికి మండల విద్యాశాఖ అధికారి-2 న్యామతుల్లా బహుమతులను అందచేయటం జరిగింది.మొదటి బహుమతి గా శ్రీ విద్యకు 2016/-, రెండవ బహుమతి రామిగాళ్ల విజయ రాణికి 1516/-, మూడవ బహుమతి శు భాషిణి కి 1016/-, నాలుగో బహుమతి మేరీ ప్రసన్నకు 516/-, ఐదవ బహుమతి శ్రీలక్ష్మికి 516/- మిగతా వారందరికీ చీరలు, క్యారీ బాక్సులను బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ సందరరేగా ఎంఈఓ న్యామతుల్లా పాఠశాలలో ఇంత చక్కగా ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించిన పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ చరిత్ర లేనిదే మనము లేమని సంస్కృతి సాంప్రదాయాలు అనేవి తరతరాలుగా అలాగే కొనసాగాలని, అందరూ ఐకమత్యంగా వీటిని నిర్వహించాలని, ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయ బ ృందానికి క ృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి. మల్లికార్జునరావు , ఏవో పి.చంద్రకళ , డైరెక్టర్ పి.శారద , అకాడమీ డైరెక్టర్ చంద్రమౌళి , ప్రధానోపాధ్యాయులు డి.మహమ్మద్ రఫీ , పాఠశాల ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొనడం జరిగింది.



# శునకాలకు పకడ్బందీగా శస్త్ర చికిత్సలు నిర్వహించాలి




**భారత జంతు సంక్షేమ మండలి సభ్యురాలు అంజలి గోపాలన్**

**గార్గేపురం డంప్‌యార్డులో సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రం పరిశీలన**

**శునకాల చికిత్సలకు సకల సదుపాయాలు ఏర్పాటుపై సంతృప్తి**

**కర్నూలు పల్లె వెలుగు** .....వీధి కుక్కల సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రాన్ని ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని భారత జంతు సంక్షేమ మండలి సభ్యురాలు అంజలి గోపాలన్, నగరపాలక అధికారులకు సూచించారు. శునకాల సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రం నిర్వహణకు సంబంధించి అనుమతుల కోసం నగరపాలక, భారత జంతు సంక్షేమ మండలికి ధరకాస్తు చేసుకుంది. అందులో భాగంగా భారత జంతు సంక్షేమ మండలి సభ్యురాలు బుధవారం కర్నూలు నగరానికి వచ్చారు. నగర శివారు గార్గేపురం డంప్‌యార్డులోని శునకాల సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. గార్గేపురం డంప్‌యార్డుకు చేరుకున్న ఆమెకు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆమె కేంద్రంలో ఉన్న శస్త్ర చికిత్స గదులు, శునకాల బోను, తదితర సౌకర్యాలను పరిశీలించారు. పలు యంత్రాల చిత్రాలను స్వయం తానే చరవాణిలో తీసుకున్నారు. నగరంలో శస్త్ర చికిత్సలు జరిగిన, ఇంకా జరగాల్సిన శునకాల సంఖ్య, కేంద్రంలో శునకాలకు అందించే ఆహారం, శస్త్ర చికిత్సలు నిర్వహించే పద్ధతులు, వంటి వివరాలపై అంజలి గోపాలన్ ఆరా తీశారు. నగర శివారున విశాలమైన ఆహ్లాదకరమైన ప్రదేశంలో కేంద్రం ఏర్పాటు చేయడంపై ఆమె అధికారులను ప్రశంసించారు. శునకాలకు సంతాన నియంత్రణ క్షేత్ర చికిత్సలను పునః ప్రారంభించేందుకు, నవోదయ సొసైటీకి ప్రాజెక్ట్ రికగ్నేషన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు అంజలి గోపాలన్ సానుకూలంగా స్పందించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కుక్కల



బెడద నివారణకు త్వరలోనే సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలను తిరిగి ప్రారంభిస్తామన్నారు. తొలుత ప్రతిరోజు సామర్థ్యం ఉన్న 20 శునకాలకు శస్త్ర చికిత్సలను నిర్వహిస్తామని, మరో 12 శునకాలకు శస్త్ర చికిత్సలకు సంబంధించిన కేంద్ర నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. నగరంలో ఇప్పటికే 10,054 శునకాలకు శస్త్ర చికిత్సలు జరిగాయని, ఇంకా 4 వేలకు పైగా శునకాలకు శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉందన్నారు. ఒక్కొక్క శునకానికి శస్త్ర చికిత్స నిర్వహించేందుకు నగరపాలక రూ.1500 లు ఖర్చు చేస్తుందన్నారు. అనంతరం అంజలి గోపాలన్, అధికారులతో కలిసి కేంద్రం బయట మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, వెటర్నరీ డాక్టర్ మల్లన్న, ఏఈ వైష?వి, నవోదయ సొసైటీ అధ్యక్షుడు గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో కమిషనర్ విస్తృత పర్యటన



**కర్నూలు పల్లె వెలుగు** నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు విస ృతంగా పర్యటించారు. బళ్ళారి చౌరస్తా వద్ద నూతనంగా నిర్మిస్తున్న బస్ షెల్టర్, ఇందిరాగాంధీ నగర్ కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు రహదారి, వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో పలు సమస్య ప్రదేశాలను కమిషనర్ పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, కార్పొరేటర్ మునెమ్మ, డిఈఈ గంగాధర్, బిల్డింగ్స్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం



**-అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయండిలి**

**-బ్యాంకర్లను సూచించిన జిల్లా కాలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 08 పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లాలోని బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా అభివ ృద్ధి చెందేందుకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్లో బీసీల స్వయం సమ ృద్ధి రుణాల మంజూరుపై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, యూబీఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సురేంద్ర గౌడ్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మనోహర్, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్



సుందర రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2024 –25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బిసి, ఈ బీసీ వర్గాలకు వ్యవసాయం, రవాణా, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ సర్వీసులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. జిల్లాలో 2156 మంది బీసీలకు 45.84 కోట్ల రూపాయలను వివిధ పథకాల కింద రుణాలను అందించాలన్నారు. అలాగే ఈబీసీ వర్గాల 73 యూనిట్లకు 1.27 కోట్లు , కమ్మ కార్పొరేషన్ క్రింద 15 యూనిట్లకు 26 లక్షలు, రెడ్డి కార్పొరేషన్ కింద 45 యూనిట్లకు 78 లక్షలు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 26 యూనిట్లకు 45 లక్షలు, బ్రాహ్మిన్ కార్పొరేషన్ కింద్ 10 యూనిట్లకు 17 లక్షల మేర స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. వీటన్నింటినీ పరిశీలించి అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయాలన్నారు. రుణాల మంజూరులో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఖచ్చితమైన లబ్ధిదారులకే మంజూరు చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. 21 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న బీసీ వర్గాల వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో ఏపీఓబిఎంఎంఎస్ వెబ్సైట్లో ఈనెల16వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి జిల్లాను టాప్ ఫైవ్ లో ఉంచాలన్నారు. లక్ష్యానికి మించి దరఖాస్తులు వస్తే స్క్రూటినీ చేసి అర్హత గల వ్యక్తులకే రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు.లి

మహాశివరాత్రి, ఉగాది బ్రహ్మోత్సవాల సందరరేగా పాదయాత్ర ద్వారా శ్రీశైలం వెళ్లే భక్తుల దారుల్లో గిరిజనులు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు. గత సంవత్సరం 30 యూనిట్లకు రుణాలు ఇచ్చారని ఈ విడత మరింత ఎక్కువ మందికి రుణాలు కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని బ్యాంకర్లను సూచించారు.

# కాశి విశ్వేశ్వర ఆంజనేయస్వామి, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు విజయవంతం చేయండి.



**రుద్రవరం. జనవరి 8పల్లె వెలుగు** ఈనెల 10వ తేదీన రుద్రవరంలోని కాశీ విశ్వేశ్వర ఆంజనేయస్వామి, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి వేడుకలు విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షులు నూకల క ృష?మూర్తి, వైస్ ప్రెసిడెంట్ నల్లగట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారి బోనగిరి క ృష?మూర్తి, ఉపాధ్యక్షులు

వంకదార శ్రీనివాసులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందరరేగా స్వామి ఆలయంలో రాత్రి 2 గంటలకు అభిషేకం, తెల్లవారుజామున 4 గంటలకు ఉత్తర ద్వార దర్శనం, ఉదయం 10 గంటలకు కళ్యాణం, మధ్యాహ్నం 1 గంటకు అన్నదానం, సాయంత్రం 4 గంటలకు గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు

# కాండం తొలచు పురుగు నివారణ పై రైతులకు అవగాహన

**నందికొట్కూరు జనవరి 8 పల్లె వెలుగు** మొక్కజొన్న పంటలో పిల్ల పురుగులు ఆకులపై పత్ర హరితాన్ని గోకి క్రమంగా కాండము లోపలికి చేరుతుందని ఆ తర్వాత పొడువాటి చిల్లులు కనిపిస్తాయని వాటి నివారణకు క్లోరెట్రీ నిప్రోలు 18.5/% ఎస్పీ 60 మిల్లీలీటర్లు ఎకరానికి రైతులు పిచికారి చేయాలని, వాటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు కార్బోపిరాన్ మూడు గ్రాములు లేదా మూడు కిలోలు ఎకరాకు పైరు మొలకెత్తిన 25 నుంచి 35 రోజుల ఆకుల సుడిల్లో వేయాలని మండల వ్యవసాయ అధికారి షేక్షావల్లి తెలియజేశారు. బుధవారం నందికొట్కూరు మండల పరిధిలోని నాగాటూరు మరియు కొణిదెల గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్షావలి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు మొక్కజొన్న పంటల సాగులో కాండం తోలుచు పురుగు నివారణకు సస్య రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా కత్తెర పురుగు మొదటి దశ గొంగళి పురుగుని పెరిగేకొద్దీ ఆకుల చివర నుండి తింటూ ఆకులను కత్తిరించినట్టుగా కనిపిస్తూ ఆకులను పూర్తిగా గమనించవచ్చునని, ఆకు సుడులను మరియు కాండాన్ని తులచి రంధ్రాలు చేసి పంట నష్టపరుస్తుందని, వీటిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు మరియు ఆత్మ సిబ్బంది, మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# సిద్ధాపురం ఎత్తిపోతల ద్వారా..... ప్రతి ఎకరాకు సాగునీరందిస్తాం, ఎమ్మెల్యే బుడ్డా,



**వైసిపి నిర్లక్ష్యంతో సిద్దాపురం నిర్వహణ అస్తవ్యస్తం,**

**పిల్ల కాలువ పనులు పూర్తి చేసి రాబికి నీరందిస్తాం,**

**200 టీఎంసీలతో నెల రోజుల్లో చెరువు నింపుతాం,**

**ఆత్మకూరు జనవరి 8పల్లె వెలుగు** సిద్దాపురం ఎత్తుపోతుల పథకం పెండింగ్ పనులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరందిలా క ృషి చేస్తానని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, బుధవారం సిద్దాపురం ఎత్తిపోతల పథకం పంప్ హౌస్... 2 ద్వారా రబీలో రైతులకు సాగు నీరందించేందుకు మోటర్లు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు, ముందుగా మోటార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగమ్మకు హారతినిచ్చి సారె సమర్పించారు, అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ రబీలో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సిద్దాపురం చెరువుకు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు, రోజు 200, టీఎంసీల ప్రకారం 30 రోజుల్లో సిద్దాపురం చెరువు నింపి రవి రైతులకు పుష్కలంగా సాగునీటిని అందిస్తామన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు హమాయంలో పట్టుబట్టి సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి రైతులకు అంకిత చేశామన్నారు , ఆయకట్టు కింద 25 వేల ఎకరాలకు నీరు అందిస్తున్నామని మరో తూము ద్వారా వెంకటాపురం క ృషా?పురం ఇంద్రేశ్వరం గ్రామాల్లో మరో ఐదారు ఎకరాలకు సాగు నీరంది లా క ృషి చేస్తామన్నారు, ఐదేళ్లు వైసిపి పాలనతో సిద్దాపురం ఎత్తిపోతల పథకం నిర్వహణను గాలి కొదిలేశారని సిద్దాపురం ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు గురై అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు, రైతు కుటుంబం, రైతు ప్రభుత్వం అంటూనే రైతులకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు, సొంత నిధులతో పనులు చేశామని గొప్పలు చెప్పుకునే వైసిపి



నాయకులు ఏమి పనులు చేశారో వారికే తెలియాలన్నారు, సిద్దాపురం ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందెందుకు కనీసం పిల్ల కాలువాలను కూడా పూర్తి చేసిన పాపాన పోలేదేన్నా, రానున్న రోజుల్లో సిద్దాపురం ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీ రందించేలా క ృషి చేస్తామన్నారు, అవసరమైన 3 కోట్లు నిధులను ముఖ్యమంత్రి ద్వారా మంజూరు చేయించి రైతు సంక్షేమానికి క ృషి చేస్తామని అన్నారు, ఈయన వెంట ఎత్తిపోతుల పథకం అధికారులు టిడిపి నాయకులు నీటి సంఘం చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి యుగంధర్ రెడ్డి మండల పట్టణ అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి వేణుగోపాల్ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు,

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



**పరిష్కరించిన అర్జీలను పూర్తి స్థాయిలో ఆడిట్ చేయాలి**

**పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రతి ఒక్క అర్జీని తప్పకుండా ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్టర్ చేయాలి**

**అన్ని గ్రామపంచాయతీ ల్లో పనులు కల్పించాలి**

**జనవరి 10, 11, 12 వ తేదీల్లో గోకులం ల ప్రారంభం**

**ఇళ్ళ నిర్మాణాల్లో ప్రోగ్రెస్ బాగుంది**

**ఫిబ్రవరి ఒకటవ తేదీ లోపు ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**


**కర్నూలు,పల్లె వెలుగు** ....రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను ఆదేశించారు..

బుధవారం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి హౌసింగ్,రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్, పంచాయతీ రాజ్ సీసీ రోడ్లు, ఉపాధి హామీ, ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల్లో ఇంకా 67 శాతం అర్జీలను పరిష్కరించాల్సి ఉందని, క ృష?గిరి, మద్దికెర, కర్నూల్, సి.బెళగల్, మంత్రాలయం, పెద్ద కడబూరు మండలాల్లో ఇంకా 75 శాతం అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని,త్వరితగతిన పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆదోని రెవెన్యూ డివిజన్ లో 30 శాతం పరిష్కారం అయ్యాయని, పత్తికొండ, కర్నూలు రెవెన్యూ డివిజన్ లలో తక్కువ సంఖ్యలో పరిష్కారం అయ్యాయని, పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు..రీ సర్వే కి సంబంధించి నిర్వహించిన గ్రామ సభల్లో 18 వేల 601 అర్జీలకు గాను 8 వేల అర్జీలు పరిష్కరించారని, ఇంకా 10 వేల అర్జీలు పెండింగ్లో ఉన్న 10 వేల అర్జీలను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు...వచ్చిన అర్జీలను కేటగిరీ వారీగా విభజించుకొని నియమ నిబంధనల ప్రకారం వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ లను ఆదేశించారు.. క ృష?గిరి, దేవనకొ%శీ%డ, మద్దికెర మండలాల్లో వెరిఫికేషన్ ప్రక్రియ ఎక్కువగా పెండింగ్ లో ఉందని, ఎందుకు జాప్యం అవుతోందని కలెక్టర్ సంబంధిత తహసిల్దార్ లను ప్రశ్నించారు.. దేవనకొండ తహసిల్దార్, మద్దికెర తహసిల్దార్ లు వి. సి కి హాజరు కాకపోవడంతో వారు రేపు కలెక్టరేట్ కు రావాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓ ను ఆదేశించారు..

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు తహసీల్దార్లు ఇచ్చిన ఎండార్స్మెంట్ లు సక్రమంగా ఉన్నాయా లేదా అని ఆర్డీఓ, డిఆర్ఓ స్థాయిలో పూర్తి స్థాయిలో ఆడిట్ జరగాలని కలెక్టర్ ఆదేశించారు..ఇప్పటివరకు 13 శాతం మాత్రమే ఆడిట్ చేశారని, డిస్పోజల్, ఆడిట్ రెండూ వంద శాతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు అన్ని అర్జీలను ఆడిట్ చేసినట్లు ప్రతి వారం తనకు సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ డిఆర్వో ను ఆదేశించారు.

అలాగే పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను కొంతమంది అధికారులు ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్టర్ చేయడం లేదని, పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రతి ఒక్క అర్జీని తప్పకుండా ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్టర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అన్ని గ్రామపంచాయతీ ల్లో ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని కలెక్టర్ ఎంపీడీఓ లను ఆదేశించారు.. గోనెగండ్ల మండలంలో, మంత్రాలయం మండలంలోని వగరూరు గ్రామంలో వలసలు వెళుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల గురించి కలెక్టర్ ఆరా తీశారు.. అక్కడ పనులు కల్పించలేదా అని అధికారులను ప్రశ్నించారు.. మంత్రాలయం మండలంలో ఈ రోజు లేబర్ రిపోర్ట్1503 కాగా, వగరూరులో 143 మందికి పనులు కల్పించడం జరిగిందని, గోనెగండ్ల మండలంలో 2249 మంది ఈ రోజు లేబర్ రిపోర్ట్ చేశారని ఆయా మండలాల ఎంపీడీవోలు పేర్కొన్నారు. నిన్న కూడా పనులు కల్పించడం జరిగిందని, సగటున 292 రూపాయలు వేతనం అందించడం జరుగుతోందని అధికారులు తెలిపారు...కలెక్టర్ స్పందిస్తూ అధికారులు గ్రామాలకు వెళ్లి సమావేశాలు నిర్వహించి పనులు కల్పిస్తున్నాం అని చెప్పి, వలసలను నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పత్రికల్లో వచ్చిన వార్తలను రిజాయిండర్లు కూడా ఇవ్వాలని కలెక్టర్ ఎంపిడిఓ లను అందించారు. తుగ్గలి మండలంలో నిర్దేశించిన లక్ష్యానికి గాను 102 శాతం పనులు కల్పించారని, అలాగే వెల్దుర్తి, ఆదోని మండలాల్లో కూడా మంచి పురోగతి సాధించారని కలెక్టర్ ఆయా మండలాల అధికారులను అభినందించారు ..అన్ని పంచాయతీల్లోనూ కచ్చితంగా పనులు జరగాలని, ఏ ఒక్క పంచాయతీలో కూడా పనులు లేకుండా ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.. సెల్ా ే ఆఫ్ వర్క్స్ కావాలంటే శాంక్షన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. ఈ మూడు నెలలు మరింత ఎక్కువగా కూలీలకు పనులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జనవరి 10వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిఠాపురంలో గోకులంలను ప్రారంభించనున్నారని, జిల్లాలో కూడా 10,11,12 తేదీల్లో గోకులం ప్రారంభోత్సవాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 370 గోకులంలకు గాను ఇప్పటివరకు 268 గోకులంలు పూర్తయ్యాయని, పెండింగ్లో ఉన్న గోకులాలను కూడా




ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ డ్వామా పీడిని ఆదేశించారు..

పంచాయతీరాజ్ అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించి పల్లె పండుగలో సాంక్షన్ చేసిన 830 పనులకు గాను ఇప్పటివరకు 764 పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులను అభినందించారు..

హౌసింగ్ కి సంబంధించి పురోగతి బాగుందని, గత వారంలో రాష్ట్రంలో 18వ స్థానంలో ఉన్న జిల్లా ఈ వారం 69 శాతంతో 13 వ స్థానంలో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. ఈ వారంలో 426 ఇళ్ల నిర్మాణాలకు లక్ష్యాలు కేటాయిస్తే 340 ఇళ్లు నిర్మించారని, ఈ వారం హౌసింగ్ లో పురోగతి బాగుందని కలెక్టర్ తెలిపారు..ఆప్షన్3 కింద కూడా ఇళ్ళ నిర్మాణం వేగంగా సాగుతోందని, ఇదే సూర్తీతో పని చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో లక్ష ఇళ్లను ప్రారంభించనున్నారని, లక్ష ఇళ్ల నిర్మాణాలలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన 4 వేల 422 ఇళ్ల లక్ష్యానికి గాను, పెండింగ్ లో ఉన్న ఇళ్లను జనవరి చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను, ఎంపిడిఓ లను ఆదేశించారు..

జిఎస్డబ్ల్యూఎస్ కి సంబంధించి మిస్సింగ్ సిటిజన్ హౌస్ హెల్డ్ మ్యాపింగ్, అంగన్వాడి కేంద్రాలలో ఉండే 0 నుండి 6 ఏళ్ల పిల్లల వరకు ఆధార్, తదితర అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.


ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే ను ఫిబ్రవరి 1వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ లను ఆదేశించారు.... మున్సిపల్ కమిషనర్ లతో కో ఆర్డినేట్ చేసుకొని ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు.. అదే విధంగా ఐపిఓ లను కూడా మండలాలకు కేటాయించి ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు. ..తాగు నీటి ట్యాంకులను శుభ్రపరచడం లో 97 శాతం, క్లోరినేషన్ చేసే ప్రక్రియలో 87 శాతం సాధించారని, ఈ అంశాలపై నిర్లక్ష్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పెండింగ్ లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు... అదే విధంగా నాట్ స్టార్టెడ్ నుండి స్టార్టెడ్ లోకి వచ్చేందుకు, రూఫ్ లెవెల్, పిల్లర్ లెవెల్ లో ఉన్న వాటిని పూర్తి చేసేందుకు గాను టైమ్ లైన్ లను నిర్దేశించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు...సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేయనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్




**కర్నూలు,పల్లె వెలుగు** ...ఈ నెల 9వ తేదిన కర్నూలు జిల్లా పర్యటనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రానున్నారు.. 9 వ తేదీన ఉ.11 గం.లకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి ఉ.11:45 గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి ఉ.11:50 గం.లకు హెలికాప్టర్ లో బయలుదేరి గణి సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించి మ.12:30 గం.లకు అప్పర్ రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అప్పర్ రిజర్వాయర్ హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.12:40 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ కు చేరుకుంటారు. మ.12:40గం.ల నుండి మ.1:15 గం.ల వరకు ప్రాజెక్ట్ ను పరిశీలించి, మ.1:15 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:25 గం.లకు పవర్ హౌస్ కు చేరుకుంటారు, అక్కడి నుంచి మ.1:40 గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:45 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ చేరుకుంటారు. మ.2 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.2:15గం.లకు వసతి గ ృహం చేరుకుంటారు. మ.3:30గం.లకు గెస్ట్ హౌస్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి గెస్ట్ హౌస్ బి3 బ్లాక్ చేరుకుంటారు. మ.3:35గం.ల నుండి సా.4:05 గం.ల వరకు సంబంధిత అధికారులు ఉప ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను వివరిస్తారు. అనంతరం సా.4:05 గం.లకు బి3 బ్లాక్ నుండి అప్పర్ ఇంటెక్ వ్యూ పాయింట్ కు బయలుదేరి సా.4:20గం.లకు అక్కడికి చేరుకుంటారు. సా.4:25 గం.లకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి సా.4:50గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. సా.4:55 గం.లకు కర్నూలు విమానాశ్రయం నుండి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారు

## యూటీఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వెంకట సుబ్బారెడ్డి




**పల్లె వెలుగు డిసెంబర్ 08** కాకినాడ పట్టణంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 17వ విద్యా వైజ్ఞానిక స్వరో?త్సవ మహాసభలలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులుగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకట సుబ్బారెడ్డి కి. నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు బివై సుబ్బారాయుడు, డోన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ నాయక్, ఎస్ గోపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ డోన్ మండలానికి చెందిన వెంకట సుబ్బారెడ్డి ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను గుర్తించి నాల్గవసారి యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం అభినందనీయమని తెలిపారు.

డోన్ మండలానికి చెందిన యూటీఎఫ్ సీనియర్ నాయకులు బాబు, శంకరయ్య ,కేశవరెడ్డి, మురళి రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి , లక్ష్మీ కాంత రెడ్డి, సుభాన్,బొజ్జన్న ,లతీఫ్, ప్రసాద్, సురేష్, సుబ్బారాయుడు, నాగరాజు ,పవన్, జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంట నమోదు సూపర్ చెక్..

**పంట బీమా ఈనెల 15 వరకు గడువు...**









**వెలుగోడు జనవరి 08 పల్లె వెలుగు** వెలుగోడు రేగడగూడూరు వేల్పనూరు గ్రామాలలో రబిలో పంట నమోదు చేసిన క్షేత్రాలు ఆత్మకూరు ఏడి ఆంజనేయ వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సూపర్ చెక్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని, పంట నమోదు ద్వారానే రైతులకు అతివ ృష్టి అనావ ృష్టి పరిస్థితిలో మరియు దాన్యం కొనుగోలు, పంట బీమా, పంట రుణాలు తదితర ప్రభుత్వ సబ్సిడీలు అందుతాయని తెలిపారు. రబిలో సాగు చేసిన పంటలకు ఈనెల 15 వరకు గడువు పొడిగించారు, కావున రైతులు పంట బీమా పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని రైతులను కోరారు. వెలుగోడు రైతు సేవ కేంద్రం నందు రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక కేడీసీసీ బ్యాంకు మరియు వేల్పనూరు స్టేట్ బ్యాంకు మేనేజర్ వారిని కౌలు రైతులకు వెంటనే పంట రుణాలు ఇవ్వవలసిందిగా వారు కోరారు. వరి నాట్లు వేసే సమయంలో సూడోమాస్ తో వరి నార శుద్ధి చేసుకోవాలని, కొసలు తుంచి కాండం తొలుచు పురుగు నివారించు కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఈవోలు సుధారాణి అంజిత్ కుమార్ రెడ్డి వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామక ృష? వెంకట శివ నాగమణి లక్ష్మీప్రసన్న రేణుక పలువురు రైతులు పాల్గొన్నారు

# నాపై ఆరోపణలు నిరూపించు.

**ఐదేళ్లు ఎం చేస్తున్నావ్...**

**అక్రమాలు జరిగింటే...**

**ఉద్యోగులు నిబంధనల ప్రకారం పని చేసుకోండి... లేదంటే ఇబ్బంది పడతారు..**

**భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి**

**నంద్యాల, జనవరి 8,పల్లె వెలుగు** చక్రవర్తుల పల్లె పాల సొసైటీ సభ్యత్వం ను ఎలా రద్దు చేస్తావని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి విజయ పాలడైరీ చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారు.చక్రవర్తుల పల్లె పాల సొసైటీకి గత ఐదేళ్లుగా అధ్యక్షుడుగా ఉంటున్న తనను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, జగత్ డైరీ నుండి బకాయిలు ఉన్నాయంటూ ఆరోపణలు చేస్తూ ఎలాంటి ఆధారాలు చూపకుండా తన సభ్యత్వాన్ని రద్దు చేయడం పట్ల భూమా విఖ్యత్ రెడ్డి చైర్మన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన నంద్యాల లోని విజయ పాలడైరీ కి వచ్చారు.డైరీ డైరెక్టర్ లకు సమాచారం లేకుండా ఏకపక్షంగా పాలక మండలి సమావేశాన్ని ఎలా నిర్వహిస్తారని ఎండిని ప్రశ్నించారు. అనంతరం భూమా విఖ్యత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు..

విజయ పాల డైరీలో జరుగుతున్న అక్రమాలను బయట పెడుతున్నందుకే తన పై పస లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఐదేళ్లుగా మాట్లాడని చైర్మన్ ఇప్పుడే మాట్లాడుతున్నాడంటే.. భూమా కుటుంబం పాలడైరీ చైర్మన్ గా పోటీకి వస్తాననే నాపై న ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.




విజయ పాలడైరీ కి కోటిన్నర రూపాయలు అప్పుఉన్నామని తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఎస్వీ మోహన్ రెడ్డి పై భూమా జగత్ విఖ్యత్ రెడ్డి మండిపడ్డారు.జగన్ పాలడైరిలో తన భాగస్వామ్యం ఉండి అక్రమాలకు పాల్పడి ఉండింటే ఐదేళ్లుగా ఏమి చేశారని నిలదీశారు. విజయ పాల డైరీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని భూమా విఖ్యత్ ఆరోపించారు.ఏదైనా పాలక మండలి సర్వ సభ్య సమావేశం జరపాలంటే నంద్యాల విజయ పాల డైరీ లేకుంటే కర్నూలు లోని విజయ పాలడైరీ లో జరుపాలని అలాకాకుండా చైర్మన్ ఇంట్లో జరపడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. డైరీలోని ఉద్యోగులు చైర్మన్ చెప్పినట్లు వింటూ మ్యాక్స్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తే ఇబ్బందుల్లో పడతారని, ఎవరిని వదిలిపెట్టమని భూమా విఖ్యత్ రెడ్డి హెచ్చరించారు.

# దివంగత నేత భూమా నాగిరెడ్డి ఆశయాలను నెరవేరుస్తాం





## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 8 పల్లె వెలుగు** మాజీ ఎంపీ దివంగత నేత భూమా నాగిరెడ్డి ఆశయాలను నెరవేరుస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. బుధవారం భూమా నాగిరెడ్డి 61వ జయంతి సందర్భంగా భూమా ఘాట్ లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్, మనవడు భూమా వీర నాగిరెడ్డి లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి లు కార్యకర్తలకు ఎంతో అండగా ఉన్నారన్నారు. భూమా అంటే ధీమాగా ఆలోచన వచ్చేలాగా చేశారు కానీ ఈరోజు అధికారంలోకి వచ్చి కార్యకర్తలు అందరూ బాగుపడుతున్న సమయంలో వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం ఈ ప్రాంతానికి ఏమైతే చేయాలనుకున్నారో వారి ఆశయాలను కచ్చితంగా మేము నెరవేరుస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ అంటే ఒకప్పుడు గొడవలు ఫ్యాక్షన్ అనుకునే వారు ఇప్పుడు ఆళ్లగడ్డ అంటే అభివృద్ధి బాటలో నడిపించి చూపిస్తాము కార్యకర్తలకు అండగా వెన్నంటి ఉంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు . నియోజకవర్గంలోని ఆరు మండలాలలో దివంగత నేత భూమా నాగిరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భూమా నాగిరెడ్డి జయంతి పురస్కరించుకొని టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు భారీ సంఖ్యలో భూమా ఘాటుకు చేరుకొని తమ ప్రియతమ నాయకుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

## 12 న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 8, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నేల 12 వ తేది ఆదివారం ఉదయం 9 గంటలకు ఆళ్లగడ్డ పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ముగ్గుల పోటీలు, గాలిపటం ఎగరవేయు పోటీలను నిర్వహిస్తున్నారు. ముగ్గుల పోటీల్లో చుక్కల ముగ్గుకు ప్రాధాన్యత ఉంటుంది. ముగ్గుల పోటీల ప్రైజ్ లు మొదటి బహుమతి ఫ్రిడ్జ్, రెండవ బహుమతి కూలర్, మూడవ బహుమతి వాషింగ్ మిషన్. అలాగే గాలిపటం ఎగరవేయు పోటీలకు ప్రైజ్ అమౌంట్ మొదటి బహుమతి 10.000, రెండవ బహుమతి 5000 రూపాయలు ఉంటుంది. కావున ఆళ్లగడ్డ తాలూకా ప్రజలందరూ ఈ పోటీల్లో పాల్గొని మీ ప్రతిభను కనపరచుకోవాలని కోరారు.

## ఆన్లైన్ రెవెన్యూ రికార్డుల ద్వారానే రుణాలు ఇవ్వాలి : తాసిల్దార్.




**సిరివెళ్ల.(పల్లె వెలుగు** శిరివెళ్ల : వ్యవసాయం చేస్తూ ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తున్న రైతన్నలకు ఆన్లైన్ రెవిన్యూ రికార్డుల ఆధారంగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని తాసిల్దార్ పుష్ప కుమారి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బ్యాంకర్లు పట్టాదారు పాసు పుస్తకం తో ప్రాధాన్యత లేకుండా రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిరివెళ్ల మండలంలోని ఆయా బ్యాంకర్లు రైతులను పట్టాదారు పాసుపుస్తకం పేరుతో పలుమార్లు బ్యాంకుల వద్దకు తిప్పుకోకుండా అర్హత గల ప్రతి రైతన్నకు రుణాలు మంజూరు చేసి పొలం పెట్టుబడులకు సహకరించాలని తాసిల్దార్ పుష్పకుమారి సూచించారు.

## సంపూర్ణంగా వన్ బి ఖాతా వివరాలు



**సిరివెళ్ల(పల్లె వెలుగు** శిరివెళ్ల : నంద్యాల జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు తాసిల్దార్ పుష్పకుమారి పర్యవేక్షణలో వన్ బి ఖాతా నంబర్ కు సంబంధించి సంపూర? రికార్డులు భద్రపరుస్తున్నట్లు శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామ రెవెన్యూ అధికారి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి రైతుకు సంబంధించి మ్యూట్రిషన్ అప్లికేషన్ ఆధారంగా ప్రత్యేక ఫైలును తయారుచేసి రైతుకు సంక్రమించిన ఆస్తి వివరాలను దస్తావేజులను సర్వే నెంబర్ విస్తీర?ం వంటి సంపూర? వివరాలు పొందుపరుస్తున్నామని వీఆర్వో భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక ఖాతా నంబర్ వివరాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు.

## ఉమూమి తబ్లిగీ ఇస్తేమా ను సందర్శించిన మంత్రి , కలెక్టర్ , ఎమ్మెల్యే



**ఆత్మకూరు. జనవరి 08 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో ఏర్పాటుచేసిన ఉమూమి తబ్లిగీ ఇస్తేమా రెండో రోజుకు చేరుకుంది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా.ఐ.ఏ.ఎస్ , శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి , నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఐ.పీ.ఎస్ ముఖ్య అతిథులుగా హాజరై ఇస్తేమాను సందర్శించారు . అనంతరం అక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు . అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అలాగే ఇస్తేమాకు ప్రజలు ఎక్కడెక్కడ నుంచి వచ్చారు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడతా మత పెద్దలతో సమావేశమై కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మంగళవారం ప్రారంభమైన ఇస్తేమా కార్యక్రమం గురువారం సాయంత్రం తో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఏ ప్రాంతాలకు చెందినవారు పాల్గొన్నారు అనే విషయాలపై మత పెద్దలతో అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఇక్కడ ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యం కోసం ఏర్పాటుచేసిన ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా.ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం సాయంత్రం ముగుస్తున్నందున వెళ్లే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా అందరూ వెళ్లేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందే ఏర్పాటు చేసుకున్న ప్రణాళిక ద్వారా పంపించాలన్నారు . అక్కడ నిర్వహించే ఇస్తేమా గురించి మత పెద్దలతో చర్చించి విషయాలు తెలుసుకున్నారు ఏదైనా అవసరం ఉంటే వెంటనే సంబంధిత అధికారికి తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు అలాగే అందరూ అధికారులు మీకు ఎల్లవేళలా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.అనంతరం మత పెద్దలు గౌరవ మంత్రివర్యులు , గౌరవ కలెక్టర్ గౌరవ ఎమ్మెల్యే , గౌరవ జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , ఆర్డిఓ , ఎమ్మార్వో , డిస్టిక్ మైనార్టీ వెలోరే అధికారిని , ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## విష్ణుసహస్రనామం మరియు భగవద్గీత పారాయణం.



**బేతంచెర్ల జనవరి 8 పల్లె వెలుగు** 10-01-2025, శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక పూదోట మఠం నందు ఉదయం 6:00 గంటల నుండి 9:00 గంటలకు భగవద్గీత పారాయణం కలదు. అలానే ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు విష? సహస్రనామ పారాయణం ఉంటుంది. కావున భక్తుదులు ఈ యొక్క పారాయణం లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. (వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కలదుఅని పూదోట మఠం నిర్వాహక కమిటి ఆధ్వర్యంలో నిర్వహింతురని సేవా దాత గుండా గోపాల్ బుధవారం తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-బేడ బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గ రాముడు**



**0ంతనంద్యాల ప్రతినిధి. జనవరి 08 . పల్లె వెలుగు** నంద్యాల స్థానిక సంజీవనగర్ గేటు శ్రీనిధి హెూటల్ దగ్గర ఉదయం నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పై మున్సిపల్ కాంట్రాక్టర్ చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బేడ బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గ రాముడు అన్నారు .ఈ సందర్భంగా స్థానిక వైయస్సార్ నగర్ లో ఉన్న టిడిపి కార్యాలయంలో తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ ఈరోజు నంద్యాలలో మున్సిపల్ కమిషనర్ పై దాడి జరిగిందని సోషల్ మీడియాలో వార్తలు రావడంతో దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి ఘటనలు వల్ల పునరావృతం అయితే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని ఎవరైతే ఈ పనిని చేశారో వారు బేసరత్తుగా మున్సిపల్ కమిషనర్ కి క్షమాపణ చెప్పాలని అన్నారు . పోలీస్ అధికారులు కూడా ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని , ఇలా జరిగినప్పుడు వెంటనే స్పందించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే నాగేంద్ర , హిమాం హుస్సేన్ , దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## తమ్మడపల్లె గ్రామంలో రీసర్వేపై గ్రామసభ నిర్వహణ




**మహానంది జనవరి 8 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషా?త్మకంగా రైతుల భూ వివాదాలను పరిష్కరించేందుకు రీసర్వేను ప్రవేశపెట్టిందని మహానంది తహసిల్దార్ పి.రమాదేవి,రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ బి.కామేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో రీసర్వేపై గ్రామసభ నిర్వహించి ప్రజలకు వారు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రఫీ,గ్రామ సర్వేయర్లు,వీఆర్వోలు,జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,టిడిపి నాయకులు జనార్దన్ రెడ్డి,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పై గ్రామ సభ నిర్వహణ...

**వెలుగోడు జనవరి 08 పల్లె వెలుగు :** వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ సర్వేను ప్రవేశపెట్టిందని ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా పైలెట్ గ్రామం వేల్పనూరు లో గ్రామ సభ నిర్వహించారు.తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులందరూ తమ వివరాలు పరిశీలించుకొని తగిన ఆధారాలు ఫీల్డ్ స్టాఫ్ కి అందించాలన్నారు.గ్రౌండ్ ట్రూ థింగ్ నకు హాజరై తమ అనుభవ గట్లను అధికారుల ద్వారా సర్వే చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీ టీ చంద్రశేఖర్,మండల సర్వేయర్ ఉపేంద్ర,రీ సర్వే టీం సభ్యులు, గ్రామ సర్పంచ్ సర్దార్,గ్రామ రైతులు పాల్గొన్నారు



## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు: కలెక్టర్ వెట్రి సెల్వి





**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 8 పల్లె వెలుగు** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద అర్హులైన ప్రతీ ఒక్కరికీ రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బ్యాంకర్లు, అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం పీఎం విశ్వకర్మయోజన పథకం అమలుపై అధికారులు, బ్యాంకర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పీఎం విశ్వకర్మయోజన పథకం కింద 18 సాంప్రదాయక చేతివ ృత్తులకు వారి ఆర్థిక చేయూతకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని, జిల్లాలో పీఎం విశ్వకర్మయోజన పథకం కింద 2458 మందికి మంజూరు చేసి శిక్షణ అందించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న ధరఖాస్తులలో అర్హులైన వారికి రుణాలు అందించేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, పరిశ్రమల శాఖ జీఎం సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, జిల్లాపంచాయతి అధికారి కె. అనురాధ, ప్రభృతులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటకు బీమా చేసుకోవాలి:

**మండల వ్యవసాయ అధికారి**



**శిరివెళ్ళ: పల్లె వెలుగు** (యర్రగుంట్ల)బీలిసిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారి సుధాకర్ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందరరేగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీలో వరి సాగు చేసిన ప్రతి ఒక్క రైతుకు పంటకు భీమా చేయించుకోవాలని కోరారు.

వరి పంటలో దిగుబడులు తగపంట పంట నష్టం సంభవించినచో భీమా ద్వారా రైతులకు ఆర్థిక భరోసా పొందవచ్చని కావున ప్రతి ఒక్క రైతు తప్పకుండా పంటను బీమా చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

రైతులు ఎన్ని ఎకరాలు వరి సాగు చేసి ఉంటే అన్ని ఎకరాలకు చేయించుకోగలరని దీనికి కౌలు రైతులకు కూడా అర్హులని తెలిపారు.

వరి పంటకు జనవరి 15 చివరి తేదీ కావున వరి సాగు చేసిన ప్రతి ఒక్క రైతు దగ్గరలోని మీసేవ సెంటర్లకు 126/చెల్లించి బీమా చేసుకోవాలని రైతులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో రైతు భరోసా వి ఏ ఏ లు గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు

## బేతంచెర్ల లో పొలం పిలుస్తోంది. గూటుపల్లె ఆర్.బుక్కాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం.



**బేతంచెర్ల జనవరి8 పల్లె వెలుగు** బుధవారం నాడు బేతంచెర్ల మండలంలోని గూటుపల్లె మరియు ఆర్.బుక్కపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో గూటుపల్లె గ్రామం లో వేరుశెనగ పొలం ను పరిశీలించడం జరిగింది , వేరుశెనగ పూత దశలో ఉన్న పొలాలకు జిప్సం ఎకరానికి 200 కేజీలు వేసుకుంటే, దిగుబడి పెరుగుతుందని సూచించడం జరిగింది. మరియు కంది పంటను ప్రభుత్వానికి అమ్ముకోవడానికి రైతు సేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించడం జరిగింది. ఆర్ బుక్కాపురం గ్రామం లో చిన్న మల్కాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ జగదీష్ కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఎవరైనా కౌలు రైతులు పంట రుణాలు కావాలంటే,బ్యాంక్ లో సంప్రదించాలని సూచించారు. మరియు బ్యాంక్ సేవల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మధు , బెన్నీ రాజు మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రఖ్యాతి పాల్గొనడం జరిగింది.



# అల్లా మార్గంలో నడిపించేలా బోధించేదే... ఇస్తామ





**ఆరాటంగా లక్షలాది మందితో ఇస్తామ వేడుకలు,**

**ఇస్తామ ప్రత్యేక ప్రార్థనలు చేసిన మత పెద్దలు ,**

**యువత చెడు మార్గం వదిలి అల్లా బాటలో నడవాలి,**

**ప్రతి ముస్లిం ధైర్యంగా నవాజ్ చేయాలి,**

**ముఫ్తి మసూద్ మౌలానా సత్తార్**

**లక్షలాదిగాతరలివచ్చిన ముస్లింలు.,..**

**కిక్కరిసిన ఆత్మకూరు,**

**ఆత్మకూరు జనవరి 8 పల్లె వెలుగు** ముస్లిం సోదరులు యువత అల్లా మార్గాన్ని వదిలి చెడు విన్యాసాలకు బానిసలు కాకుండా సన్మార్గమైన అల్లా మార్గంలో నడిపించేలా బోధించేదే ఉమామి తబ్లిగీ ఇస్తామా అని ముస్లిం మత పెద్దలు మసూద్ ముఫ్తి మౌలానా సత్తార్ లు అన్నారు, ప్రపంచవ్యాప్తంగా జరిగే ఉమామి తబ్లిగీ ఇస్తామ భాగంగా ఆత్మకూరు పట్టణంలో ఇస్తామాను నిర్వహించగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి లక్షలాదిగా ముస్లిం సోదరులు తరలివచ్చారు, ఇస్తామ నిర్వాహకులు వచ్చిన ముస్లిం సోదరులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు, ఇస్తామాకు వచ్చిన మత పెద్దలు అల్లా బోధనలు చేయడంతో పాటు భయాన్ లు చదివించారు, ఈ సందరరేగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి ముస్లిం తప్పకుండా అల్లా మార్గంలో నడవాలని అబద్ధాలు దొంగతనం జూదం మోసం లాంటి వాటిని వదిలి అల్లా బోధించిన సన్మార్గంలో నడవాలని అన్నారు, ఇతర మతాలను గౌరవిస్తూ నమాజ్ ఐదు పూటల చదవాలన్నారు, ప్రధానంగా యువత మత్తుకు బానిసల విచ్చలవిడి జీవితాన్ని జీవిస్తూ చెడు మార్గంలో నడిపిస్తున్నారని వాటిని వీడి అల్లా చూపించిన మార్గంలో నడవాలన్నారు, ప్రతి ముస్లిం ధైర్యంగా నమాజ్ చేయాలని ప్రతి ముస్లిం కర్తవమని అన్నారు, ఇతరుల పట్ల ప్రేమ అనురాగాలతో సోదర భావంతో మెలుగుతూ అల్లా మార్గంలో నడిపించాలన్న సంకల్పంతోనే ఇస్తామ లను నిర్వహించడం జరుగుతుందన్నారు, మూడవరోజు అయిన తొమ్మిదవ తేదీ గురువారం అందరూ బాగుండాలని అత్యంత భక్తి శ్రద్ధలతో దువా చేయడం జరుగుతుందని ప్రతి ముస్లిం దూవలో పాల్గొనాలని మత పెద్దలు కోరారు, ఇస్తామ ప్రశాంతత జరిగేలా ప్రతి ముస్లిం సహకరించాలని అన్నారు, మూడు రోజుల పాటు నిర్వహించే ఇస్తామాకు పలు ప్రాంతాల నుంచి లక్షలాదిగా ముస్లిం సోదరులు తరలి రావడంతో ఆత్మకూరు పట్టణం కిక్కరిసిపోయింది, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అధికారులు నిర్వాహకులు వాలంటీర్ల ద్వారా ఏర్పాట్లు చేశారు

## ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ లో మెగా ఈవెంట్ నిర్వహణ







**నంద్యాల ప్రతినిధి. జనవరి 08 .పల్లె వెలుగు** :నంద్యాల ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తయిన సందరరేగా ఆర్జీఎం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత మిద్దె శాంతి రాముడు ఏర్పాటు చేసిన మెగా ఈవెంట్ లో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , మాజీ జెడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అన్ని రంగాలలో రాణించాలని వారు చదువుతున్న స్కూల్ కి మరియు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. అలాగే విద్యతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమైనవని వాటిలో కూడా తమ ప్రతిభ చూపించాలని కోరారు . ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందరరేగా యాజమాన్యానికి విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులకు స్కూల్ స్టాఫ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ చూపించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఆర్జీఎం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఎండి మిద్దె శివరాం , మిద్దె రఘురాం , ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ హెచ్ఎం , తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తోపులాట.. ఆరుగురు మృతి

**తిరుమలలో ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు**

**రేపటి నుంచి టోకెన్ల జారీ**

**తిరుపతిలోని టోకెన్ జారీ కేంద్రాల వద్దకు పోటెత్తిన భక్తులు**

**తిరుపతిలోని మూడు కేంద్రాల వద్ద భారీ తోపులాట**

**మృతుల్లో ఐదుగురు మహిళలు**




తిరుమలలో ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ దర్శనాల కోసం తిరుపతి, తిరుమలలో రేపటి నుంచి టోకెన్ల జారీకి టీటీడీ ఏర్పాట్లు చేసింది. అయితే, భక్తులు ముందుగానే టోకెన్ జారీ కేంద్రాల వద్దకు భారీగా తరలివచ్చారు.

ఈ క్రమంలో, తిరుపతిలోని శ్రీనివాసం, బైరాగిపట్టెడ, సత్యనారాయణపురం వద్ద ఉన్న టోకెన్ జారీ కేంద్రాల వద్ద భక్తుల మధ్య భారీగా తోపులాట చోటుచేసుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు సొమ్మసిల్లి పడిపోవడంతో వారిని తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. వారిలో చికిత్స పొందుతూ ఆరుగురు మ ృతి చెందారు. వారిలో ఐదుగురు మహిళలు ఉన్నట్టు గుర్తించారు.

ఈ ఘటనపై స్పందించిన అధికారులు ఘటన స్థలాలకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్దకు అదనపు పోలీసు బలగాలను తరలించారు.

## గొప్ప మనసు చాటుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులు...



**వెలుగోడు జనవరి 08.పల్లె వెలుగు** వెలుగోడు మోడల్ స్కూల్ 10వ తరగతి చదువుతున్న వాహిద్ భాష అనే విద్యార్థి నెల రోజులుగా శరీరంలో తీవ్రమైన ఇనొక్షన్తో బాధపడుతున్నాడు రోజుకు దాదాపు 70 వేల వరకు ఖర్చవుతుందని తల్లిదండ్రులు తెలిపారు విషయం తెలుసుకున్న విద్యార్థి చదివే పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తమ వంతు సహాయంగా 95313/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు వహీద్ భాషా త్వరగా కోలుకోవాలని మనసూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు.



# విశాఖలో భారత ప్రధాని రోడ్ షో





**అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన విశాఖవాసులు**

**పూలతో ప్రజల నీరాజనాలు అందుకున్న ప్రధాని, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి**

**వెంకటాద్రి వంటిల్లు నుంచి ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వరకు కొనసాగిన రోడ్ షో**

**ప్రజలకు అభివాదం చేస్తూ సభా వేదికకు చేరుకున్న పీఎం**

**విశాఖపట్నం చీఫ్ బ్యూరో, జనవరి 8 :పల్లె వెలుగు** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖలో నిర్వహించిన రోడ్ షో లో విశాఖవాసులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఒక రోజు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం విశాఖపట్నం చేరుకున్న పీఎం ఐఎన్ఎస్ దేగా నుంచి సాయంత్రం స్థానిక వెంకటాద్రి వంటిల్లుకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఓపెన్ టాప్ వాహనంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించారు. ఈ క్రమంలో ప్రధాని, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ప్రజల నుంచి పూల వర్షంతో నీరాజనాలు అందుకున్నారు. వెంకటాద్రి వంటిల్లు నుంచి ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వరకు సుమారు కిలో మీటరు మేర భారత ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ వాహనంపై నుంచి ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసి ముందుకు సాగారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ ప్రధాని ముందుకు సాగారు. ఈ రోడ్ షోలో కూటమి నేతలు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరు కాగా మోదీ.. మోదీ.. అనే నామస్మరణతో విశాఖ ప్రాంతం మారుమోగింది. మోదీ, చంద్రబాబు, పవన్ రోడ్ షో పట్ల విశాఖ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




## ప్రధాని నరేంద్ర మోదీకి ఆత్మీయ వీడ్కోలు



**విశాఖపట్నం, చీఫ్ బ్యూరో జనవరి 08: పల్లె వెలుగు** విశాఖపట్నంలో వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలు ముగించుకొని తిరిగి రాత్రి పయనమవుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐఎన్ఎస్ డేగలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు సాదర వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో పార్లమెంటు సభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు డి. పురంధేశ్వరి, జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్, నగర పోలీసు కమీషనర్ శంక బ్రతా బాగ్చి, శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి మూర్తి, కెఎస్ఎన్ రాజు, ఆర్ వీఎస్ కెకె రంగారావు, బోనెల విజయ చంద్ర, టి. జగదీశ్వరి, మామిడి గోవిందరావు, ఎంఎల్సీ దువ్వారపు రామారావు, ఎన్టీఆర్ వైద్య సేవ అధ్యక్షులు సీతంరాజు సుధాకర్, టిడిపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ నజీర్, శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షుడు బి. ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ ఎం. దేముడు, లీగల్ సెల్ కన్వీనర్ డి. నూకరాజు, బిజెపి మండల అధ్యక్షులు ఎం. కాళేశ్వరరావు, పాత గాజువాక బిజెపి మండల అధ్యక్షులు డి. పావని, బిజెపి రాష్ట్ర కన్వీనర్ కె. బంగారు బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## స్వపక్షం లో విపక్షం

**నంద్యాల రూరల్, జనవరి 08 :పల్లె వెలుగు** ఓ రాజకీయ పార్టీకి మీడియాలో అనుకూల వార్తలు వస్తే.. బాగుంది బాగుందని ఆ పార్టీ అధిష్టానం అనుకుంటుంది. అదే నెగెటీవ్ వార్తలు వస్తే.. ఇదెక్కడి గొడవ రా బాబూ.. అనుకుంటుంది. దాన్ని ఏ విధంగా కంట్రోల్ చేయాలోననే ఆలోచన చేస్తుంది. అలాంటిది.. ఆ రాజకీయ పార్టీ కేడరే మీడియా పాత్ర పోషిస్తే ఎలా ఉంటుంది..? అయితే బ్లాక్ బ్లస్టర్.. లేదా అట్టర్ ప్లాప్ అన్నట్టుగా ఉంటుంది. ఇప్పుడు ఏపీలో ఇదే తరహా రాజకీయం కన్పిస్తోంది.

కేడర్.. మీడియా పాత్ర పోషించడమనే పాయింట్ పాతదే కదా.. ఇందులో కొత్తేముంది అనుకోవచ్చు. 1994కు ముందు నుంచి కొద్దిగా.. 2004 తర్వాత నుంచి మరింత ఎక్కువగా తెలుగునాట రాజకీయాల్లో ఈ మాట వినిపిస్తూనే ఉంది. ఇప్పుడు సడెనుగా ఈ ప్రశ్న ఎందుకు ఉత్పన్నమైందనే డౌట్ రావచ్చు. కానీ ఈ డౌట్ రావడానికి కారణం లేకపోలేదు. తమ ప్రత్యర్థి పార్టీకి మీడియా సపోర్ట్ ఉందని.. తమకు లేదని.. కాబట్టి కేడరే మీడియా పాత్ర పోషించాలని.. నిజాలను ప్రజలకు వివరించాలని రాజకీయ నేతలు కొందరు చెప్పేవారు. ఇలా చెప్పిన వారిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అగ్రగణ్యుడు. ఓ విధంగా చెప్పాలంటే తెలుగు రాజకీయాల్లో బహుశా ఆయనే ఆద్యుడు కూడా కావచ్చు. (సబ్జెక్ట్ టు కరెక్షన్..) వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత నుంచి ఈ మాట తరుచూ వినబడుతూనే ఉంది. ఈ క్రమంలోనే వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా ఇదే లైన్ తీసుకున్నారు. ఆయనకు ఏకంగా సొంత పత్రిక, ఛానెల్ ఉన్నప్పటికీ.. మీడియా సపోర్ట్ లేదని మాట్లాడేవారు. దీని మీద విమర్శలు వచ్చాయి.. ఇది వేరే విషయం. ఇక టీడీపీ విషయానికొస్తే.. టీడీపీ కూడా నెమ్మదిగా అదే బాట పట్టింది. మనకు మీడియా సపోర్ట్ లేదు.. కార్యకర్తలే మీడియా పాత్ర పోషించాలనే లైన్ తీసుకుంది. ఇది 2014 ఎన్నికల్లో చిన్నగా.. 2019 ఎన్నికల్లో ఓ మాదిరిగా.. ఉంటే.. 2024 ఎన్నికల్లో మాత్రం పెద్ద ఎత్తున ఇదే తరహా ప్రచారం చేసింది టీడీపీ. సోషల్ మీడియాను ఆయుధంగా వాడుకుని.. ప్రత్యర్థి వైసీపీని టార్గెట్ చేసుకుంది టీడీపీ కేడర్. అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ చేసిన ఘోరతప్పిదాలతో పాటు.. టీడీపీ కేడర్ చేసిన సోషల్ మీడియా యుద్ధం కూడా టీడీపీని, కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి ఉపయోగపడ్డాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

అయితే ఇప్పుడు టీడీపీకి ఓ విచిత్రమైన ఇబ్బంది వస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీడియా పాత్ర పోషించిన కేడర్.. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ పాత్ర నుంచి బయటకు రాలేకపోతోంది. ఆ పాత్రలోనే ఇమిడిపోయి కంటిన్యూ చేస్తోంది. దీంతో ఇప్పుడు కేడరే టీడీపీకి అతి పెద్ద క్రిటిక్ బ్యాంకులా తయారైంది. ఇటు పార్టీలోనూ.. అటు ప్రభుత్వంలోనూ టీడీపీ అధినాయకత్వం తీసుకుంటున్న ప్రతి నిర?యాన్నిపోస్ట్ మార్టం చేసేస్తోన్నారు కేడర్. చంద్రబాబు, లోకేష్ సహా ఏ ఒక్కర్ని వదిలి పెట్టకుండా పార్టీ సానుభూతి పరులే విపరీతమైన పోస్టింగులు పెట్టేస్తున్నారు. విశ్లేషణలు చేసేస్తున్నారు. తీసుకున్న నిర?యాల వల్ల కలిగే లాభాలేంటనే అంశాల కంటే.. ఎదురు కాబోయే ప్రమాదాలను వివరిస్తున్నాయి. అలాగే పార్టీ అధినాయకత్వం ఓ రాంగ్ డెసిషన్ తీసుకుందని భావిస్తే.. దాన్ని తప్పు పట్టడానికి కార్యకర్తలు ఏ మాత్రం వెనుకాడడం లేదు. ఏకంగా వాల్ స్క్రీన్లు పెట్టి మరీ చేస్తున్న తప్పులను స్వయంగా కార్యకర్తలు.. సానుభూతి పరులే ఎండగట్టేస్తున్నారు. ప్రస్తుతం మెయిన్ స్ట్రీమ్ మీడియాలో వస్తున్న వార్తలు ఓ విధంగా చెప్పాలంటే చద్ది వార్తలుగా మారిపోతున్న పరిస్థితి. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు, మంత్రులు చేసే తప్పిదాలను ఎత్తి చూపడమే కాదు.. ఏకంగా చంద్రబాబు, లోకేష్ వంటి అగ్ర నాయకులు తప్పు చేశారని భావిస్తే.. వారిని లిటరలుగా నిలబెట్టి మరీ సోషల్ మీడియాలో కడిగి పారేస్తున్న పరిస్థితి ఏపీ అధికార పార్టీలో కన్పిస్తోంది.

దీంతో దీనిపై ఏపీ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. ఈ తరహా పరిణామం మంచికో.. చెడుతో అర్థం కావడం లేదు. సీఎంగా, పార్టీ అధినేతగా.. చంద్రబాబు కావచ్చు.. కీలక నేతలుగా ఉన్న లోకేష్ సహా ఇతర కొంత మంది నేతలు కొన్ని డెసిషన్స్ తీసుకునే సందరరేలో ఓ యాంగిల్ నుంచే కాకుండా.. అన్ని కోణాల్లో ఆలోచించి నిర?యాలు తీసుకోవాల్సి ఉంటుంది. అలా నిర?యాలు తీసుకునే సందరరేలో కొద్ది మందిని నొప్పించవచ్చు. పార్టీ, ప్రభుత్వ విశాల ప్రయోజనాలను.. ద ృష్టిలో పెట్టుకుని తీసుకునే నిర?యాలు ఉంటాయి. అవి చాలా మందికి మింగుడు పడకపోవచ్చు. అలాంటి సందరాల్లో చంద్రబాబో, లోకేషో తీసుకున్న నిర?యాలను పోస్ట్ మార్టం చేస్తూ కూర్చొంటే ప్రత్యర్థి పార్టీలకు పని మరింత సులువు అవుతుంది. ఇక న్యూట్రల్సుకూ తప్పుడు సంకేతాలు పంపినట్టు అవుతుంది. ఈ తరహా చర్చ ఏకంగా సొంత పార్టీ కేడర్ నుంచే జరుగుతోందంటే పార్టీకి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే సందరరేలో మరో చర్చా జరుగుతోంది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందనడానికి ఇదే నిదర్శనం అనే వారూ లేకపోలేదు. రాంగ్ ట్రాకులో వెళ్తున్న వారిని సరైన ట్రాకులో పెట్టడం ద్వారా.. కేడరే పార్టీకి సరైన ఫీడ్ బ్యాక్ అందించినట్టుగా ఉంటుందని.. ఇదో రకంగా మంచిదేననే వారూ ఉన్నారు. మొత్తంగా చూస్తే.. ఈ పరిణామం మంచికో, చెడుకో అర్థం కాకుండా ఉందనే చెప్పాలి. కేడర్ ఒకసారి కంట్రోల్ తప్పితే.. తిరిగి తమ దారిలోకి తెచ్చుకోవడం అధిష్టానానికి ఏమంత ఈజీ కాదనే చర్చ జరుగుతోంది. అంతర్గత ప్రజాస్యామ్యం విపరీతంగా ఉందని భావించే కాంగ్రెస్ పార్టీలో కూడా పార్టీ అధినాయకత్వం తీసుకునే నిర?యాలపై ఇంతటి పోస్ట్ మార్టం జరగడం లేదు.

ఓ విధంగా చెప్పాలంటే.. ప్రపంచంలోనే ఏ రాజకీయ పార్టీలోనూ కన్పించని విచిత్రమైన పరిస్థితి టీడీపీలో కన్పిస్తోంది. సాహో.. జయహో అనే పరిస్థితి నుంచి కాస్కో అనే పరిస్థితికి టీడీపీ కేడర్ చేరుకున్నట్టే కన్పిస్తోంది. సొంత పార్టీ కేడరే.. అధినాయకత్వం తీసుకుంటున్న నిర?యాలతో విబేధించడమే కాకుండా.. వాటిని పోస్ట్ మార్టం చేయడమంటే మామూలు విషయం కాదు. ఈ విషయంలో టీడీపీ అధినాయకత్వం ఆలోచన ఏ విధంగా ఉందో మరి.

**మీడియా పాత్ర పోషిస్తున్న టీడీపీ కేడర్..**

**సాహో కాదు.. కాస్కో అంటూ హైకమాండ్ కు సవాల్ విసురుతున్న టీడీపీ కేడర్..**

**ప్రతి నిర్ణయాన్ని పోస్ట్ మార్టం చేస్తూ పోస్టింగులు..**



## తిరుపతి విష్ణునివాసం వద్ద తొక్కిసలాట ఘటనపై హెూంమంత్రి అనిత దిగ్భ్రాంతి




**అమరావతి.** వైకుంఠ ఏకాదశి టిక్కెట్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాటలో నలుగురు చనిపోవడం అత్యంత బాధాకరం గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయాలందించేలా చూడాలని ఆదేశం తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుతో ఫోన్ చేసి మాట్లాడి వివరాలు తెలుసుకున్న హెూంమంత్రి అనిత రుయా ఆసుపత్రి అత్యవసర సేవల విభాగం వద్ద పరిస్థితులను అదుపు చేయాలన్న హెూంమంత్రి

భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మహిళలు, చిన్నారులు, వ ృద్ధుల భద్రతపై ప్రత్యేకంగా ద ృష్టి సారించాలని హెూంమంత్రి ఆదేశం

## ఈ నెలాఖరు నుంచి ప్రజల్లోనే... జగన్ కీలక నిర్ణయం



వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలో నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందరరేగా మాట్లాడుతూ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని, చంద్రబాబు దుర్మార్గపు పరిపాలన వల్ల మనం ప్రజలకు తోడుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

మన పాలనలో అన్నీ ఇంటివద్దనే డోర్ డెలివరీ చేశాం... కానీ ఇప్పుడు ప్రజలు టీడీపీ నాయకుల వద్దకు తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని జగన్ వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో మనమంతా ప్రజలకు అండగా నిలవాలని నేతలకు కర్తవ్యబోధ చేశారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959